తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
ఆదివారం
27 జూలై 2025
పేజీలు : 10
Follow :



# ఏ నిమిషానికి ఏమి జరుగునో..!

- శిథిలావస్థలో నాగులపల్లి ప్రాథమిక పాఠశాల
- పెచ్చులూడుతున్న పాఠశాల పైకప్పు
- వానొస్తే భయం.. కూలేందుకు సిద్ధం భయాందోళన మధ్య విద్యార్థుల చదువులు
- ఏళ్లు గడుస్తున్నా పట్టించుకోని అధికారులు

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 26 (జనం సాక్షి)**
పాఠశాల తరగతి గదిలో ప్రశాంతంగా విద్యనభ్యసించాల్సిన విద్యార్థులు భయం గుప్పిట పాఠాలు వింటున్నారు. ఉరుస్తున్న పైకప్పు, శిథిలావస్థకు చేరి పెచ్చులూడుతున్న పాఠ శాల గదులు వెరసి ఏ నిమిషానికి ఏం జరుగుతోందనని విద్యా ర్థులు భయాందోళనకు గురవుతున్నారు. విద్యాభివృద్ధికి కృషి చేస్తామని సమావేశాల్లో చెప్పే ఉన్నతాధికారులకు ఇలాంటి పాఠశాలలు కనిపించడం లేదు పాఠశాలల నివేదికలపై సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరించాల్సిన ఉన్నతాధికారులు ఆదిశగా చర్యలు చేపట్టలేదు దీనికి నిదర్శనమే సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని నాగులపల్లి ప్రాథమిక పాఠశాల దుస్థితి. నాగులపల్లి పాఠశాలపై 'జనం సాక్షి' ప్రత్యేక కథనం మిగతా2లో..



# ఫ్రెండ్లీ పోలీస్ సేవలు అందించాలి

## జిల్లా పోలీస్ కార్యాలయం, ఇతర పోలీస్ స్టేషన్లను సందర్శించి తనిఖీ చేసిన డి.ఐ.జి. చౌహాన్

**గద్వాల నడిగడ్డ,జూలై 26(జనం సాక్షి)**
ప్రజలకు అందుబాటులో ఉండి ఫ్రెండ్లీ పోలీస్ సేవలను అందించాలని జోన్ డి.ఐ.జి ఎల్.ఎస్.చౌహాన్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారము జోగుళాంబ కోదండ పూర్‌లోని ఆలంపూర్ సర్కిల్ కార్యాల యాన్ని, అలంపూర్, గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్లను, జిల్లా పోలీస్ కార్యాలయంను జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావుతో కలిసి సందర్శించి ఆయా స్టేషన్‌ల రికార్డ్సను, పరిసరాలను, పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది నిర్వహిస్తున్న విధులను, జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయా సెక్షన్ అధికారుల రికార్డ్సను తనిఖీ చేశారు. అందులో భాగంగా కోదండ పూర్‌లోని ఆలంపూర్ సర్కిల్ కార్యాలయాన్ని పరిశీలించారు. సర్కిల్ కార్యాలయానికి సంబంధించిన సర్కిల్ ఇన్ఫర్మేషన్ బుక్, క్రైం డైజెస్టర్ రికార్డు ,ప్రభుత్వ ప్రాపర్టీ రిజిస్టర్, పిటిషన్ రిజిస్టర్‌లను పరిశీలించారు. సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్‌లలో డయల్ 100 కాల్ రాగానే వెంటనే ఆయా పోలీస్ స్టేషన్‌ల సిబ్బంది సంఘటనా స్థలానికి చేరు కుని సమస్యను పరిష్కరించేటట్లు చూడాలని, అలాగే బ్లూకోల్ట్స్,పెట్రోల్ కార్ నిరంతరం 24x7 గస్తీ నిర్వహి ంచేటట్లు ఆయా ఎస్సైల ద్వారా చర్యలు చేపట్టాలని ఆలంపూర్ సిఐ రవి బాబుకు సూచించారు. తరచుగా సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్‌ల ను తనిఖీ చేయాలని, సిబ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలనీ మిగతా 9లో..

# వరద ప్రాంతాలను గుర్తించి సెక్యూరిటీ సిబ్బందిని నియమించాలి

**మత్స్యకారులు చెరువులోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి**

**మున్సిపాలిటీలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలి**

**మహబూబ్ సాగర్ చెరువును పరిశీలించిన కలెక్టర్ ప్రావిణ్య**



**సంగారెడ్డి టౌన్ జూలై 26 (జనం సాక్షి)**
సంగారెడ్డి పట్టణంలోని మహబూబ్ సాగర్ చెరువును జిల్లా కలెక్టర్ ప్రావిణ్య శనివారం ఆకస్మికంగా సందర్శించారు. భారీ వర్షాల కారణంగా చెరువు నిండుకుంటున్న చెరువు ను కలెక్టర్ పరిశీలించారు. చెరువు తూము ను, అలుగును కలెక్టర్ పరిశీలించారు. చెరువు నిండితే వరద వచ్చే ప్రాంతాలను గుర్తించి 24 గంటల పాటు సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. చెరువు పై భాగంలో ఎక్కడైనా ఇండ్లలోకి నీరు వస్తే వెంటనే సమాచారం అందించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు కూడా ముందు జాగ్రత్త సూచనలు చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సంగా రెడ్డి మున్సిపల్ పరిధిలో కంట్రోల్ రూమును ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను, నీటిపారుదల శాఖ అధికా రులను కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలి ప్రతిరోజు చెరువు నీటిమట్టాన్ని పరిశీలించి మిగతా 9లో..

## జస్టిస్ మాధవి దేవికి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్



**వనపర్తి బ్యూరో జులై 26 జనంసాక్షి**
వనపర్తి జిల్లాలో ఉన్న ఎస్.డి.యం. న్యాయ కళాశాల వార్షిక దినోత్సవ వేడు కలు నిర్వహిస్తుండగా ఈ వేడుకలకు తెల ంగాణ హైకోర్టు జడ్జి జస్టిస్ టి. మాధవి దేవి ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు వన పర్తి జిల్లాకు విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హైకోర్టు జడ్జిని ఆర్ అండ్ బి అతిథి గృహంలో స్వాగతం పలికారు. వనపర్తి జిల్లా న్యాయస్థానం నుండి సీని యర్ సివిల్ జడ్జి కమ్ సెక్రెటరీ వి. రజనీ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జి. కళార్చన, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కె. కవిత, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కిరణ్ కుమార్, కౌన్సిల్ సభ్యులు, ఆర్డీఓ సుబ్రమణ్యం సైతం స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

# సీజనల్ వ్యాధుల వ్యాప్తి పట్ల అప్రమత్తం

**- గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్**

**గద్వాల నడిగడ్డ,జూలై 26 (జనం సాక్షి)**
వర్షాకాలం సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధికారులను ఆదేశించారు.
శనివారం ఇటిక్యాల మండలంలోని కొండేర్ గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఆస్పత్రిలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టలని తెలిపారు. ఆశ వర్కర్ల దగ్గర అన్ని రకాల మందులు జ్వరం,దగ్గు సీజనల్ వ్యాధులకు సంబంధించిన అవసరమైన మందులు



అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ కొరకు గ్రామాల్లో నీరు నిలిచి ఉండే ప్రదేశాల్లో దోమలు పెరగకుండా కిరోసిన్ చల్లడం, దోమల మందు కొట్టడం, బ్లీచింగ్ పౌడర్, ఆయిల్ బాల్స్ వేయడం వంటి ముందస్తు మిగతా 9లో..

# ఏ నిముషానికి ఏమి జరుగునో..!

- శిథిలావస్థలో నాగులపల్లి ప్రాథమిక పాఠశాల
- పెచ్చులూడుతున్న పాఠశాల పైకప్పు
- వానొస్తే భయం.. కూలేందుకు సిద్ధం
- భయాందోళన మధ్య విద్యార్థుల చదువులు
- ఏళ్లు గడుస్తున్నా పట్టించుకోని అధికారులు







**సంగారెడ్డి ప్రతినిధి, జులై 26 (జనం సాక్షి)**
పాఠశాల తరగతి గదిలో ప్రశాంతంగా విద్యనభ్యసించాల్సిన విద్యార్థులు భయం గుప్పిట పాఠాలు వింటున్నారు. ఉరుస్తున్న పైకప్పు, శిథిలావస్థకు చేరి పెచ్చులూడుతున్న పాఠ శాల గదులు వెరసి ఏ నిమిషానికి ఏం జరుగుతోందనని విద్యా ర్థులు భయాందోళనకు గురవుతున్నారు. విద్యాభివృద్ధికి కృషి చేస్తామని సమావేశాల్లో చెప్పే ఉన్నతాధికారులకు ఇలాంటి పాఠశాలలు కనిపించడం లేదు పాఠశాలల నివేదికలపై సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరించాల్సిన ఉన్నతాధికారులు ఆదిశగా చర్యలు చేపట్టలేదు దీనికి నిదర్శనమే సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని నాగులపల్లి ప్రాథమిక పాఠశాల దుస్థితి. నాగులపల్లి పాఠశాలపై 'జనం సాక్షి' ప్రత్యేక కథనం

**శిథిలావస్థలో నాగులపల్లి పాఠశాల**

సదాశివపేట మండలంలోని నాగులపల్లి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల చితిలావస్థకు చేరుతుంది. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పాఠశాల భవనం ఎప్పుడు కూర్చుందాం అన్న భయం గుప్పెట్లో విద్యార్థులు చదువులు కొనసాగిస్తున్నారు. చినుకు వానకే చిత్తడిగా మారిన పాఠశాలలో భయంతో బిక్కుబిక్కుమంటూ పాఠశాలకు వస్తున్న విద్యార్థులు తిరిగి ఇంటికి వెళ్లే వరకు విద్యార్థుల తల్లిదండ్రులు ఎదురుచూసే పరిస్థితి నెలకొంది.

గత సంవత్సరం 22 మంది విద్యార్థులు ఉన్న పాఠశాల ను కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులు దాతల సహాయంతో విద్యార్థులకు కావాల్సిన అన్ని వసతులు కలిపించారు. మండలంలో కూడా నాగులపల్లి పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు తెచ్చారు. గత కలెక్టర్ క్రాంతి అల్లూరి చేతులమీదుగా పాఠశాల కరపత్రాలు విడుదల చేసి ఔరా అనిపించుకున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న 20 మంది విద్యార్థులను తిరిగి నాగులపల్లి ప్రాథమిక పాఠశాలలో చేర్పించేందుకు ఉపాధ్యా యులు ఎంతో కృషి చేశారు. తల్లిదండ్రులు, గ్రామస్థుల సహకారంతో 22 మంది విద్యార్థులు ఉన్న పాఠశాల సంఖ్య 47 మందికి పెంచారు. కానీ తల్లిదండ్రులలో ,ఉపాధ్యాయులలో ఒకటే భయం ఎక్కడ పాఠశాల కూలిపోతుందో అని, వర్షం పడితే చాలు విద్యార్థులను తల్లిదండ్రులు పాఠశాల కు పంపడంలేదు. ఇటీవల బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులు ఎంతోమంది ప్రైవేట్ పాఠశాలకు చెందిన విద్యార్థులను పాఠశాలలో చేర్పించి సంఖ్యను పెంచినప్పటికీ శిథిలావస్థలో ఉన్న భవనాల కారణంగా వర్షం పడితే చాలు విద్యార్థులను పంపడానికి తల్లిదండ్రులు వెనుకంజ వేస్తున్నారు. దీంతో వర్షం పడ్డ రోజు ఉపాధ్యాయులు బిక్కు బిక్కుమంటూ కాలం వెళ్లదీయాల్సి వస్తుంది. వర్షాకాలంలో విద్యాబోధనకు ఆటంకం కలుగుతుందని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి పాఠశాల మరమ్మత్తులతో పాటు నూతన పాఠశాల భవనాలు నిర్మించడానికి కృషి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు కోరుతున్నారు. ప్రస్తుత కలెక్టర్ పి. ప్రావీణ్య వెంటనే స్పందించి నాగులపల్లి ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణం కానీ, మరమ్మతులు కానీ చేయించి విద్యార్థుల చదువులకు సహకరించాలని గ్రామస్తుల కోరుతున్నారు.

**పెచ్చులూడుతున్న పాఠశాల పైకప్పు**

పాఠశాల తరగతి గదులు శిథిలావస్థకు చేరుకు న్నాయి. పైకప్పు పెచ్చులూడి విద్యార్థులపై పడే ప్రమాదం ఉంది. దీంతో విద్యార్థులు భయం నీడన పాఠాలు వింటున్నారు చిన్నపాటి వర్షం వచ్చినా తరగతి గదిలో నీళ్లు నిలిచిపో తున్నాయి. విద్యార్థులను తరగతి గదుల్లో సర్దుబాటు చేయలేక ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారు. ఈ పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి ఏటా ఈ పాఠశాల నుంచి గురుకులాలకు, నవోదయకు ఎంపికవుతున్నారు. పాఠశాల చితిలావస్థకు చేరుకోవడంతో విద్యార్థులు చదువుపై శ్రద్ధ పెట్టడం లేదు.

**పిల్లలను బడికి పంపలేకున్నాం**

**- చాకలి సురేష్, విద్యార్థి తండ్రి.**



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించండి అన్ని సదుపాయాలు, సౌకర్యాలు కల్పిస్తామని ప్రచారం చేస్తు న్నారు. విద్యార్థుల కు సరిపడ భవనం నిర్మించడంలో అధికారులు, ప్రజాప్రతిని ధులు విఫలమయ్యారు. ఏళ్లనాటి భవనాల్లో తరగతులు నిర్వహిస్తుండటంతో పిల్లలను బడికి పంపించలేకున్నాం. మాగ్రామంలోని పాఠశాలపై కప్పు పెచ్చులూడి పడుతున్నాయి.

**నూతన భవనం ఏర్పాటు చేయండి .. భయంగా ఉంది**

**- విద్యార్థి శ్రీనిధి**



మా పాఠశాల తరగతి గది పైకప్పు పైపెచ్చు లూడి, గోడలు దెబ్బతినడంతో భయంగానే పాఠశాలకు వస్తు న్నాం. వర్షాకాలంలో ఎప్పుడు పాఠశాల భవనం కూలుతుందో తెలియని పరిస్థితి. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పాఠశాల భవనంలోకి నీరు చేరడంతో కూర్చోలేకపోతున్నాం. మా పాఠశాలకు వెంటనే మరమ్మతులు చేయించండి.

**కొత్తగా భవనాలు ఏర్పాటు చేయాలి**

**- శివానందం గౌడ్, నాగులపల్లి**



ఊరిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు కొత్తగా భవనం ఏర్పా టు చేస్తే విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుంది. వర్షాకాలం భవనాలు ఉరుస్తున్నాయి. వర్షం వస్తే ఆరుబయట ఉండాల్సిందే. ఇలాంటి పరి స్థితుల్లో మా పిల్లలను ప్రైవే టు పాఠశాలలకు పంపించాల్సిన పరిస్థితి ఏర్పదు డుంది. అధికారులు, ప్రజా ప్రతినిధులు పిల్లలను ప్రభుత్వ పాఠశా లల్లోనే చేర్పించాలని చెబుతున్నారు కానీ పాఠ శాలలో కావలసిన సౌకర్యాలను పట్టించుకోవడం లేదు. నాగుల పల్లి గ్రామంలో పాఠశాల నూతన భవనం నిర్మించండి.



## అమీరాబాద్‌లో "స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ" సభ్యుల పరిశీలన

**న్యాల్ కల్, జూలై 26, (జనం సాక్షి) :**
జాతీయ ఉపాధి హామీ పథకం, స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ సభ్యుల బృందం పనులను పరిశీలించారు. మండలంలోని అమీరాబాద్ గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన ఇంకుడు గుంతలు వ్యక్తిగత మరుగుదొడ్లు కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, అంగన్వాడి భవనాలు, పాఠశాల గదులు, సీసీ రోడ్లు, తదితర పనులను నేరుగా పరిశీలించారు. ఎస్బిఎం సమన్వయ కర్త దేశెట్టి స్వామి, సభ్యులు అశోక్ రెడ్డిలు.. ఎంపీఓ సౌజన్య, పంచాయతీ కార్యదర్శులు రేణుక, ధనరాజ్, ఉపాధి హామీ క్షేత్రస్థాయి అధికారి వైద్యనాథ్ లతో కలిసి చేపట్టిన పనులను పరిశీలించారు.

## శాంతి భద్రతల పరిరక్షణలో సైనికుల పాత్ర మరువలేనిది

**జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**

**సైనికుల త్యాగాల వల్లే మనం ప్రశాంతంగా ఉన్నాం**

**సంగారెడ్డి జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్**





**సంగారెడ్డి ప్రతినిధి, జులై 26 (జనం సాక్షి)**
మన దేశంలో శాంతి భద్రతల పరిరక్షణలో సైనికుల పాత్ర మరువలేనిదని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. శనివారం సంగారెడ్డి జిల్లా విశ్రాంత సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య, ఎస్పీ పరితోష్ పంకజ్‌లు హాజరయ్యారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య, ఎస్పీ పరితోష్ పంకజ్‌లు జ్యోతి ప్రజ్వలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు దేశభక్తిని పెంపొందించడం కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంత దోహదం చేస్తాయన్నారు. 1999లో జరిగిన కార్గిల్ యుద్ధంలో మన సైనికులుతమ ప్రాణాలను పణంగా పెట్టి పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధంలో విజయం సాధించిన సందర్భంగా ప్రతి ఏటా జూలై 26వ తేదీన కార్గిల్ విజయ్ దివస్ జరుపుతున్నట్లు తెలిపారు. దేశ భద్రత విషయంలో మన దేశ సైనికులు ఎక్కడ రాజీ పడకుండా ఎన్నో త్యాగాలు చేసి దేశ పరిరక్షణలో భాగస్వాములు అవుతున్నారన్నారు. అలాంటి మహనీయుల గూర్చి భవిష్యత్తు తరాలకు తెలియజెప్పడం కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థు లు విద్యార్థి దశ నుండే ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ లాంటి సేవా కార్యక్రమా లలో పాల్గొనాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఎస్పీ పరతోష్ పంకజ్ మాట్లాడుతూ సరిహద్దుల్లో సైనికులు చేస్తున్న త్యాగాల ఫలితంగానే మనం ప్రశాంతంగా జీవిస్తున్నామన్నారు. దేశ సేవ కోసం సైనికులు చేస్తున్న త్యాగాలు వెలకట్టలేనివని సైనికుల త్యాగాలను గుర్తు చేసుకోవడం కోసం విజయ్ దివస్ను నిర్వహించడం జరుగుతున్నది అన్నారు. సైనికులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు దేశ భద్రత కోసం పాటుపడాలని దేశభక్తిని విద్యార్థి దశ నుంచి పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వంత్ సైనిక సంక్షేమ సంఘం నాయకులు వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ప్రమాద అంచున ఉన్న పుల్కల్, పోచారం చెరువు కట్టలు : జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



**సంగారెడ్డి ప్రతినిధి, జులై 26( జనం సాక్షి)**
గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ పారితోష్ పంకజ్ సూచించారు. శనివారం సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంలోని పుల్కల్, పోచారం గ్రామాలలో చెరువు కట్టలు ప్రమాద అంచున ఉన్నట్టు సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ చెరువులను ప్రత్యేకంగా సందర్శించి, సంబంధిత అధికారులతో మాట్లాడారు. వరద ప్రవాహం పెరిగి, ఆనకట్టలు ప్రమాద స్థాయికి చేరకముందే, ముందస్తు చర్యలు వేగవంతం చేయవలసిందిగా సంభందిత ఇరిగేషన్ అధికారులకు సూచించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జలాశయాలు చెరువులు, కుంటలను చూడడానికి వెళ్లకూడదని, పొంగిపొర్లుతున్న వాగులు వంకలను దాటడానికి ప్రయత్నించకూడదన్నారు. జలాశయాలు నిండు కుండలా మారి ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉంటుందన్నారు. పురాతన ఇండ్లలో నివాసం ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాల్సిందిగా సూచించారు. అత్యవసర సమయంలో డైల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712656739ను సంప్రదించవలసిందిగా సూచించారు. ఎస్పీ వెంట సంగారెడ్డి డి.ఎస్.పి సత్తయ్య గౌడ్, జోగిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, పుల్కల్ ఎస్సై విశ్వజన్ సిబ్బంది ఉన్నారు.

## మున్నూరు కాపు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కల్లూరి హనుమంతరావు



**శివ్వంపేట జూలై 26 జనంసాక్షి :**
తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా శివంపేట మండలం ఎదుల్లాపూర్ గ్రామానికి చెందిన కల్లూరి హనుమంతరావు ఎన్నికయ్యారు. గత ఐదారు సంవత్సరాలుగా హనుమంతరావు మున్నూరు కాపు సంఘం యొక్క అభివృద్ధి, సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు. అందులో భాగంగానే గ్రామీణ స్థాయిలో కులస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఆయన ప్రత్యేక దృష్టిసారించి వారి సమస్యలను అడిగి వాటి పరిష్కారానికి కృషి చేశారు. అంతేకాకుండా నిరుపేదలకు పుస్తే మట్టేలు పంపిణీ చేయడం ఇలా ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. హనుమంతరావు సేవలను గుర్తించిన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తమరావు, సంఘం గౌరవ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర లు కల్లూరి హనుమంతరావును, మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ శనివారం వేములవాడలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో కేహెచ్ ఆర్ కు నియామక పత్రం అందజేసీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎంకే సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మరోసారి ఎన్నికైన కల్లూరి హనుమంతరావు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో సంఘం బలోపేతానికి శక్తి వంచన లేకుండా పనిచేస్తానని, రాష్ట్ర సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తానని, కమిటీ ఆదేశాలకు అనుగుణంగా నడుచుకుంటానన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు, గౌరవ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి కార్యవర్గ సభ్యులందరికీ హనుమంతరావు తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



## మౌలిక సదుపాయాలపై అధికారులతో సమీక్ష

**- ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి శరత్**

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 26 (జనం సాక్షి) :** ఉమ్మడి జిల్లాలోని మౌలిక వసతులపై ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి శరత్, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య శనివారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో భారీ వర్షాలు కారణంగా ముందుగా తీసుకోవల సిన జాగ్రత్తలపైనా చర్యలు, వ్యవసాయం, వర్షాకాలం సన్నద్ధత, ఎరు వుల లభ్యత, వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల నివారణ పై ఆరోగ్య శాఖ పర్యవేక్షణ చర్యలు, నూతన రేషన్ కార్డుల ధ్రువీకరణ, రేషన్ కార్డుల పంపిణీ, మూడు నెలల బియ్యం పంపిణీ వివరాలు, పాఠశాలలు, బాలికల వసతి గృహాల పరిశీలనకు సంబందించిన వివరాలు, పాఠశాలలు, వసతి గృహాల మధ్యాహ్న భోజన నాణ్యత, మౌలిక సదుపాయాలపై తదితర అంశాలపై ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి శరత్ ఐఏఎస్ విస్తృతంగా సమీక్షించారు.

## అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**- వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటేష్**

**జడ్చర్ల, జులై 26 (జనం సాక్షి):** మున్సిపల్ కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికులు, ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటేష్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులతో కలిసి జడ్చర్ల మున్సిపల్ కార్మికులు చలో సిడిఎంఏ కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి హైదరాబాద్ బయలుదేరారు. ఈ సందర్భంగా ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను ఉద్యోగస్తులను పర్మినెంట్ చేసి, పిఆర్సిలో కనీస వేతనం 26 వేలుగా అమలు చేయాలని, జడ్చర్ల మున్సిపాలిటీలో 2012 నుంచి 2014 వరకు కార్మికుల, ఉద్యోగుల వేతనాల్లో కట్ చేసిన ఈపీఎఫ్ నిధులను వెంటనే కార్మికుల అకౌంట్ జమ చేయాలని అన్నారు. పట్టణ కమిటీ అధ్యక్షుడు మహేష్, ఉపాధ్యక్షులు విద్యాసాగర్, యాదమ్మ, శివలీల, స్వరూప, అరుణ్ కుమార్, శ్యామల, అనూష, అరుణ, యాదమ్మ తదితరులు బయలుదేరి వెళ్లారు.






## పాశికంటి మల్లేశం సేవలు మరువలేనివి

**- పేటలో పాశికంటి మల్లేశం సంస్మరణ సభ**

**- పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు మునిపల్లి విశ్వనాథం**

**సదాశివపేట జూలై 26(జనం సాక్షి)**
సదాశివపేట పద్మశాలి సంఘం అభివృద్ధి కోసం పాషి కంటి మల్లేశం చేసిన సేవలు మరువలేమని పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు మునిపల్లి విశ్వనాథ్ అన్నారు. శనివారం సదాశివపేట పద్మశాలి సేవ సంఘం ఆధ్వర్యంలో పాశికంటి మల్లేశం సంస్మరణ సభను,పట్టణ పద్మశాలి పట్టణ అధ్యక్షుడు మునిపల్లి విశ్వనాథం అధ్యక్షత చేనేత సహకార సంఘంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మునిపల్లి విశ్వనాథం మాట్లాడుతూ పాసి కట్టి మల్లేశం పద్మశాలి సంఘానికి అనేక సేవలు అందించారని, ఆయన ఆధ్వర్యంలో పట్టణ భవన నిర్మాణం కూడా జరిగిందని తెలిపారు. పద్మశాలిలు అన్ని రంగాలలో ముందుండాలని పోరాడే వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి అధ్యక్షులు గుండు సత్యనారాయణ, రాష్ట్ర యువజన అధ్యక్షులు గండమల్లి రాజు, పద్మశాలి సంఘం సభ్యులు మునిపల్లి రామకృష్ణ, హరికృష్ణ, చిలవరి వెంకటేశం, సుప్పాల శ్రీనివాస్, విజయ్ కుమార్, సంజు కుమార్ పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలతో జరభద్రం : ఎస్ఐ

**పాపన్నపేట, జులై 26 (జనంసాక్షి) :**



ఏకధాటిగా కురుస్తున్న వర్షాలతో మండల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని శనివారం పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ సూచించారు. వనదుర్గా ప్రాజెక్ట్‌కు ఎగువ నుండి వరద నీరు వస్తున్నందున పశువుల కాపరులు, రైతులు, అటు వైపు వెళ్లవద్దని, మత్స్యకారులు చేపల వేట సాగించవద్దన్నారు. విద్యుత్ స్తంభాలు,తీగలకు దూరంగా ఉండాలని,పంట పొలాలకు విద్యుత్ సరఫరా చేసే ప్రక్రియలో వ్యవసాయ దారులు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. శిథిలమైన ఇంట్లో నివాసం ఉండవద్దన్నారు. ఏదైనా సాయం కోసం స్థానిక ఠాణాకు లేదా చరవాణి నెంబర్ 100కు ఫోన్ సంప్రదించాలన్నారు.

## వరి నాట్లు వేసిన యూనివర్సిటీ విద్యార్థినీలు

**జడ్చర్ల, జులై 26 (జనం సాక్షి):**



హైదరాబాద్ మల్లారెడ్డి యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ సైన్స్ ఫైనల్ ఇయర్ విద్యార్థినీలు హరిప్రియ, వైష్ణవి, గయని, ఝాన్సీలు గ్రామీణ వ్యవసాయ పని అనుభవ (రావేప్) కార్యక్రమంలో భాగంగా శనివారం కృషి విజ్ఞాన కేంద్రంలో మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తునికి గ్రామ రైతు పొలంలో విద్యార్థినీలు వరునాట్లు వేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని హరిప్రియ సూచిస్తూ అధిక దిగుబడి నిచ్చే కేఎన్ఎం 1638 వరి వంగడం, ఇది మద్యస్థ సన్నని తక్కువ కాలపరిమితి గల వరి వంగడం అని, 120 నుండి 125 రోజులలో పంట చేతికి వస్తుందని, ఈ వంగడం గాల్ మిడ్జ్, ఆకు ఎండు తెగులు, మెడ తెగులును తట్టుకొని అధిక దిగుబడులను ఇచ్చే వరి వంగడంగా పేరుగాంచిందని తెలిపారు. మేము వేసిన వరి నాటు కేఎన్ఎమ్ వంగడం వరి నాటు వాడడం జరిగిందన్నారు. మహిళ రైతులతో కలిసి వరి నాట్లు వేయడం ఆనందంగా ఉందని అన్నారు.



# శ్రావణం.. శుభప్రదం..!

- పవిత్రమాసం పూజలు, ఉపవాసాల సమయం
- ఆధ్యాత్మిక శోభతో కళకళలాడనున్న ఆలయాలు
- వ్రతాలు, నోములతో ఆలయాలు ఇళ్లలోనూ సందడి
- కేతకి సంగమేశ్వర ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు





**సంగారెడ్డి ప్రతినిధి, జులై 26 (జనం సాక్షి)**

శుభాలు అందించే శ్రావణ మాసం వచ్చింది. ప్రకృతి కూడా నూతన శోభను సంతరించుకుంది. వర్షాలు ప్రారంభమయ్యాయి. శ్రావణ మాసంలో ప్రతి ఇల్లూ ఆలయాన్ని తలపిస్తుంది. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఆలయాలను ప్రత్యేకంగా అలంకరించారు. సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో గల శ్రీ కేతకి సంగమేశ్వర ఆలయంలో శ్రావణమాసం పురస్కరించుకొని రోజు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నిత్యం కేతకి సంగమేశ్వర స్వామిని ప్రత్యేకంగా అలంకరిస్తున్నారు. రోజు ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

**ఈ నెలంతా మహిళలకు పండగే..**

నెల రోజులపాటు ఉదయం, సాయంత్రం భగవన్నామ స్మరణలో ఉంటారు. శ్రావణ మాసంలో చేపట్టే ఏ కార్యక్రమాలు ఎంతో పవిత్రతతో కూడుకున్నది. అంతే కాకుండా ఈ నెలలో ఎన్నో మంచి రోజులు, విశిష్ట పండగలు కూడా ఉన్నాయి. సనాతన ధర్మంలో హిందూ చాంద్రమానం ప్రకారం పన్నెండు మాసాల్లో ఐదోది ఎంతో పవిత్రత కలిగినటువంటిది శ్రావణ మాసం. పౌర్ణమినాడు చంద్రుడు శ్రవణ నక్షత్రంలో సంచరించడం వల్ల ఈ నెలకు శ్రావణ మాసం అని పేరు వచ్చింది. వర్ష రుతువు ప్రారంభమవుతుంది.



త్రిమూర్తుల్లో స్థితికారుడు, దుష్ట శిక్షకుడు, శిష్ట రక్షకుడు అయిన మహావిష్ణువుకు, ఆయన దేవేరి (భార్య) మహాలక్ష్మికి అత్యంత ప్రీతికరమైన మాసం శ్రావణం కావడంతో.. మహావిష్ణు పూజకు ఎంతో శక్తి ఉంటుందని పురాణాలు చెబుతున్నాయి.

**నోముల మాసం**

వ్రతాలు, పూజలు, నోములకు నెలవైనది శ్రావణ మాసం. ఈ నెలలో ఇంటింటా శ్రావణ శోభ కనిపిస్తుంది. శ్రావణంలో నోచే ప్రతి నోముకూ ఓ విశిష్టత ఉంది. వెంకటేశ్వరస్వామి నక్షత్రం కూడా శ్రవణమే కాబట్టి ఆయన భార్య లక్ష్మీదేవికి, సోదరి గౌరికి శ్రావణ శుక్రవారాల్లోనే ప్రత్యేక పూజలు చేస్తారు. ఈ నెలలో వచ్చే శుక్రవారాలు నోములకు, వ్రతాలకు కేటాయించడానికి ప్రత్యేక కారణమే ఉంది. శ్రావణ పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజున వరలక్ష్మీ వ్రతం చేసుకుంటారు. మంగళగౌరీ వ్రతాన్ని శ్రావణ మాసంలో వచ్చే ఏ మంగళవారంనాడైనా చేసుకో వచ్చు. ఈ వ్రతాన్ని యువతులు పెళ్లికి ముందు నాలుగేళ్లు, పెళ్లి తర్వాత ఒక ఏడాదిపాటు నిర్వహిస్తారు. వరలక్ష్మీ వ్రతం మాత్రం పౌర్ణమికి ముం దు వచ్చే శుక్రవారం రోజున చేస్తారు. ఈ వ్రతాన్ని జీవితాంతం ఆచరిస్తారు. మంగళగౌరి వ్రతం ఐదోతనం కోసం, సంతానం కోసంబీ వరలక్ష్మీ వ్రతాన్ని కుటుంబ సౌఖ్యం కోసం చేస్తారు. రెండు వ్రతాలు నిర్వహించే పద్ధతుల్లో, చెప్పే కథల్లో కూడా స్వల్ప వ్యత్యాసాలున్నాయి.

**శివారాధనకు ఎంతో విశిష్టత**

దక్షిణాయనంలో వచ్చే విశిష్టమైన మాసాల్లో శ్రావణం ఒకటి. ఈ మాసం శివపూజకు విశిష్ట మైనది. ముఖ్యంగా భగవంతుని ఆరాధనలో శివ, కేశవ భేదం లేకుండా పూజించడానికి ఎంతో విశిష్టమైనది. శ్రావణ మాసంలో చేసే కార్యక్రమాలు వేల రెట్లు శుభ ఫలితాలు ఇస్తాయి. సోమవారాలు పగలంతా ఉపవాసం ఉండి రాత్రి వేళల్లో స్వామివారికి రుద్రాభిషేకాలు, బిల్వార్చన చేస్తే పాపాలు కడతేరుతాయని శాస్త్ర వచనం. సోమవరాల్లో శివుడి ప్రీత్యార్థం వ్రతం ఆచరించాలి. ఈ వ్రతంలో ఉపవాసం ఉండగలిగినవారు పూర్తిగా, అలా సాధ్యంకాని పక్షంలో రాత్రి పూజ ముగిసిన తర్వాత ఆహారాన్ని భుజించవచ్చు.

ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల అనేక శుభఫలితాలు కలుగుతాయి. వీటికితోడు శ్రావణ శుక్ల పక్షంలో గల పదిహేను రోజులు ఎంతో విశిష్టమైనవని, ఒక్కోరోజు ఒక్కో దేవుడికి పూజలు చేయాలని వేద శాస్త్రాలు చెబుతున్నాయి. ఈ మాసంలో భక్తితో ఆచరించే ప్రతి పూజకు తగిన ప్రతిఫలం ఉంటుందన్నారు పండితులు.

**శ్రావణమాసంలో వచ్చే పండుగలు**

శ్రావణ మాసం అంతా పండగల సందడి కొనసాగుతుంది. నాగుల చవితి.. గౌరీ పంచమి.. మంగళగౌరీ వ్రతం.. వరలక్ష్మీ వ్రతం.. కృష్ణాష్టమి.. రాఖీపౌర్ణిమ ఇలా ప్రధాన పండుగలను మోసుకొచ్చే శ్రావణ మాసం శుక్రవారం నుంచి ప్రారంభమైంది. సకల దేవతలకు అత్యంత ప్రీతికరమైన శ్రావణ మాసం.. అన్ని మాసాల కంటే ఎంతో శుభప్రదమైనదని పురాణాలు చెపుతున్నాయి. శుభకార్యాలు, నోములు, వ్రతాలు ఈ మాసంలోనే అధికంగా ఉంటాయి.

**శ్రావణమంతా శుభకరమే**

**- అర్చకులు నాగరాజు స్వామి.**



శ్రావణమాసమంతా శుభకరమైనది. ప్రత్యే కించి శని వారాలలో ఆంజనేయస్వామికి విశిష్ట పూజలు నిర్వహి స్తున్నా కూడా మిగతా రోజులు కూడా పుణ్యదాయకమైనవే. ఈ మాసమంతా క్రమం తప్పక పూజలు చేస్తే అంతా మంచే జరుగుతుంది. కేతకి సంగమేశ్వర స్వామికి అభిషేకం చేయడం పుణ్యప్రదం.

**శైవులకు కూడా ఇష్టమైనది**

**- అర్చకులు శివ స్వామి**



శ్రావణమాసం కేవలం వైష్ణవులకేగాక శైవులకు కూడా ఎంతో ప్రాము ఖ్యమైనది. ఈ మాసం లోని సోమ వారాల్లో పార్వతీమాతకు కుంకుమపూజ, మంగళ వారాల్లో శ్రీ మంగళగౌరీ వ్రతాలు నిర్వహిస్తే భక్తులకు పుణ్యం లభిస్తుంది. శ్రీ కేతకి సంగమేశ్వరాలయంలో సామూహిక అభిషేకాలు, శివ పంచాక్షరి మంత్రం, ప్రతి సోమవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

# ప్రమాదాలకు గురై మరణించిన శాశ్వత వికలాంగులకు రూ.10 లక్షలు ఇవ్వాలి



**- తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి**

**చేర్యాల జులై 26 (జనంసాక్షి) :**

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలకు ముందు కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గీత కార్మికులకు చనిపోయిన, శాశ్వత వికలాంగులు ఐన వారికి రూ. 10 లక్షల రూపాయలు ఇస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం తక్షణం ప్రభుత్వం ఏర్పాటైన నుండి నేటి వరకు తాటి ప్రమాదాలకు గురై మరణించిన శాశ్వత వికలాంగులైన బాధ్యత కుటుంబాలకు 10 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇచ్చి హామీ నిలబెట్టుకోవాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి డిమాండ్ చేశారు. శనివారం రోజు కల్లు గీత కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్ కేజీకేఎస్ చేర్యాల పట్టణ అధ్యక్షులు గుడాల గణేష్ పట్టణ కార్యదర్శి పచ్చిమడ్ల రాములు ఆధ్వర్యంలో తాటి ప్రమాదానికి గురైన బురగోని శ్రీనివాస్, కల్లుగీత కార్మిక సంఘం సీనియర్ నాయకులు కూరెల్ల యాదగిరి కుమారుడు కూరెల్ల తిరుపతి కామెర్ల వ్యాధితో తీవ్రమైన లివర్ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతూ చావు బతుకుల మధ్య ఇబ్బందులు పడుతున్న వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. బాధితుల పిల్లల ఉన్నత చదువులకు, కుటుంబ పోషణకు ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడడంతో వారి కుటుంబాన్ని అన్ని విధాలా ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేజీకేఎస్ చేర్యాల పట్టణ సొసైటీ అధ్యక్షులు పచ్చిమడ్ల సిద్ధిరాములు, కేజీకేఎస్ కొమురవెల్లి మండల అధ్యక్షుడు తాళ్ళపల్లి రాజు గౌడ్, సీనియర్ నాయకులు పచిమట్ల వెంకటయ్య గుడాల, బోంగోని భాస్కర్ ,రాజయ్య పచ్చిమడ్ల కృష్ణమూర్తి, నేరెళ్ల నరేష్, బండి శ్రీనివాస్ పచ్చిమట్ల మహేందర్ బురగోని శ్రీనివాస్, పచ్చిమడ్ల సత్తయ్య, కొయ్యడ నరేష్, గుడాల నర్సయ్య, నర్సింలు, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాల అభ్యున్నతికి దివంగత మాజీ మంత్రి రాజనర్సింహ కృషి

**సంగారెడ్డి, జులై 26 (జనం సాక్షి)**

బలహీన , దళిత వర్గాల అభ్యున్నతి కోసం దివంగత మాజీ మంత్రి రాజనర్సింహ కృషి చేశారని కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తు చేశారు. రాష్ట్ర వైద్యా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తండ్రి దివంగత మాజీ గృహ నిర్మాణ శాఖ మంత్రి రాజనర్సింహ వర్ధంతి సందర్భంగా శనివారం సంగారెడ్డి లోని మంత్రి నివాసంలో ఆయన విగ్రహానికి మంత్రి దామోదర రాజనర్సింహ కూతురు త్రిష ఘనంగా నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, బడుగు, బలహీన, దళిత వర్గాల అభ్యున్నతి కోసం శాసన సభ్యులుగా, చట్టసభలలో సుదీర్ఘ పోరాటం చేసిన దార్శనికులు సిలారపు రాజనర్సింహ అని వర్ధంతి సందర్భంగా వారి మనుమరాలు త్రిష రాజనర్సింహా అన్నారు. మాజీ మంత్రి రాజనర్సింహ అందించిన సేవభావాన్ని, రాజకీయ విలువలను , ఆశయాలను, అందోల్ నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం చేసిన కృషిని త్రిష రాజనర్సింహా స్మరించుకున్నారు. అందోల్ నియోజక వర్గం నుండి 1967, 1972, 1978 శాసన



సభ్యులుగా హ్యాట్రిక్ సాధించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రిగా అట్టడుగు వర్గాల అభ్యున్నతి కీ సుదీర్ఘ కాలం పాటు సేవలను అందించి చిరస్థాయిగా నిలిచారని యువ నాయకురాలు త్రిష రాజనర్సింహా కొనియాడారు.

# నిరుపేదల ఏళ్ల కల నెరవేరింది



**దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న45 వేల కుటుంబాలకు రేషన్ కార్డు కలిగిన ప్రతి నిరుపేదకు సన్న బియ్యం పంపిణీ**

**యూరియా కుత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు**

**రైతుల అవసరాలకు సరిపడా జిల్లాలో అందుబాటులో యూరియా ఎరువులు**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**తూప్రాన్ జులై 26 (జనం సాక్షి):**
నిరుపేద కుటుంబాలకు ఎన్నో ఏళ్ల నుండి ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఇప్పుడు నెరవేరిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. శనివారం తూప్రాన్‌లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ ఎంపీడీవో కార్యాలయంలో రేషన్ కార్డుల పంపిణీలో పాల్గొన్న కలెక్టర్ అనంతరం తెలంగాణ రైతు అగ్రోస్ సేవా కేంద్రమును తనిఖీ చేసిన కలెక్టర్ తూప్రాన్ ఎంపీడీవో కార్యాలయంలో ఆహార భద్రత కార్డుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, తాసిల్దార్ సంబంధిత రెవిన్యూ అధికారులు తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ జిల్లా వ్యాప్తంగా 45 వేల కుటుంబాలు కొత్త రేషన్ కార్డులు మరియు కొత్త కుటుంబ సభ్యుల చేరిక ద్వారా లబ్ధి జరుగుతుందన్నారు. ప్రభుత్వం ముందు చూపుతో వర్షాకాలం ని దృష్టిలో పెట్టుకుని మూడు నెలల రేషన్ ఒకేసారి అందించడం జరిగిందన్నారు. ఈరోజు ప్రభుత్వం అందించిన సన్న బియ్యాన్ని రేషన్ కార్డు లబ్ధిదారులందరూ సంతోషంగా ఉపయోగిం చుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రజా పాలన గ్రామ సభలో సపరేటుగా రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్న వారందరికీ కూడా అర్హత మేరకు అందించడం జరిగింది అన్నారు మీ సేవలో చేసుకున్న దరఖాస్తు లను కూడా పరిగణలోకి తీసుకున్నామన్నారు. క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా ఎంక్వైరీ నిర్వహించి అర్హత ఉన్నవారికి ఆహార భద్రత కార్డులు జారీ చేయడం జరిగిందన్నారు. కొత్త రేషన్ కార్డులలో పేర్లు చేర్చే ప్రక్రియ జరిగిందన్నారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. అనంతరం కలెక్టర్ మున్సిపాలిటీలోని తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం ను ఆయన పరిశీలించారు. జిల్లాలో ప్రస్తుత వానాకాలం సీజన్ పంటల సాగు కోసం రైతుల అవసరాలకు సరిపడా యూరియా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని, కలెక్టర్ స్పష్టం చేశారు. రికార్డులలో పేర్కొన్న విధంగా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయా లేవా అని పరిశీలించారు. ఎరువుల కొనుగోలు కోసం వచ్చిన రైతులను కలెక్టర్ పలుకరించి, సరిపడా ఎరు వులు అందుతున్నాయా అని ఆరా తీశారు. జిల్లావ్యాప్తంగా యూరియా సరిపడా అందుబాటులో ఉంచా మని ఎక్కడా కొరత లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మన జిల్లా వ్యాప్తంగా ఎరువుల పురుగు మందుల దుకాణాలను రెవెన్యూ, పోలీస్ వ్యవసాయ శాఖ సమన్వయంతో జాయింట్ యాక్షన్ టీమ్స్ ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు నిర్వహిస్తున్నామని వివరించారు. సిఫిజికల్ స్టాక్ ,ఈపాస్ మిషన్ ద్వారా తనిఖీ ప్రైవేట్ , ఫ్యాక్స్ డీలర్స్ యూరియా బ్లాక్ మార్కెట్స్‌కు తరలిపోకుండా ఎంక్వైరీ చేయడం జరిగిం దన్నారు. ఎంక్వయిరీలో జిల్లాలో ఎక్కడా కూడా ఇటువంటి సంఘటనలు జరగటలేదని నిర్ధారణ అయిం దని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో ఇంకనూ జూలై నెలలో రైతులకు ఎంత మేరకు అవసరం ఉంటుందో అంతకుమించి యూరియా నిల్వ ఉందన్నారు. ఆగస్టు మాసానికి సంబంధించి ముందుగా ప్రతిపాదన పంపించగా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ముందుగానే యూరియా మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అన్ని ప్రాంతాలలో రైతులకు ఎరువులు అందేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నా మని, ఎట్టి పరిస్థితుల్లో ఎరువుల కొరత తలెత్తకుండా పర్యవేక్షణ చేస్తున్నామని భరోసా కల్పించారు.

## మమ్మల్ని వదిలి వెళ్ళకండి సార్

**- షాపూర్ గ్రామ విద్యార్థులు ఆవేదన**

**నాగలిగిద్ద జూలై 26 (జనం సాక్షి)**
మండలం షాపూర్ గ్రామంలో మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులు మమ్మల్ని వదిలి వెళ్ళద్దు సార్ అని కన్నీరు కారుస్తున్నారు. షాపూర్ ప్రాథమిక పాఠశాలలో బోధిస్తున్నటువంటి ఉపాధ్యాయుడు బసవ ప్రభు లస్కరి తాండా పాఠశాలకు బదిలీ అవ్వడంతో విద్యార్థులు, తల్లి తండ్రులు ఆందోళన చెందుతున్నారు.బసవ ప్రభు సార్ వెళ్ళొద్దంటూ కన్నీరు పెట్టుకోవడం అందర్నీ కలిచివేసింది, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించేవాడు,మా సార్ మాకు దూరం అయ్యేవిధంగా చేయకండి ఓ పెద్ద సార్లు అని గోల చేస్తున్నారు.




## పన్నీరులో ఫంగస్.. మార్ట్ కు రూ.30 వేల ఫైన్..!

**హుస్నాబాద్, జూలై 26 (జనంసాక్షి)**
హుస్నాబాద్ రిలయన్స్ మార్ట్‌లో ఓ వ్యక్తి విక్రయించిన పన్నీరులో వచ్చిన ఫంగస్‌పై స్పందించిన మున్సిపల్ అధికారులు శనివారం మార్ట్‌ను తనిఖీ చేసి రూ. 30 వేల జరిమానా విధించారు. ఈ మేరకు గడువు ముగిసిన సరుకులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో ఇన్చార్జి మేనేజర్ సంపత్ రావు, సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, ఇంచార్జ్ ఆర్ఐ ప్రసాద్, శంకర్, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రామాన్ని దత్తత తీసుకుని అభివృద్ధికి కృషి చేస్తా

**- మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి**

**- గ్రామానికి వైకుంఠరథం వితరణ**

**తూప్రాన్ జూలై 26 (జనం సాక్షి):**
ముప్పిరెడ్డిపల్లి గ్రామాన్ని దత్తత తీసుకుని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని మాజీ సర్పంచి శేఖర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ ప్రభావతి పెంటన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని దత్తత తీసుకుని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. వైకుంఠ రథం, విధి దీపాలు, రోడ్లు, సీసీ కెమెరాలు తన సొంత ఖర్చుతో చేస్తునన్నారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా పెద్ద ఎత్తున గ్రామానికి హామీలు కురిపించిన చంద్రశేఖర్ రెడ్డిని ఆయనకు గ్రామ పెద్దలు సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుర ప్రము ఖులు ప్రముఖ నాయకులు ఎలక్షన్ రెడ్డి, నర్సింలు, సత్యనారాయణ, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## పొగాకు రహిత సమాజం కొరకు పాటుపడాలి : ఎంఈఓ

**మల్దకల్ జులై 26(జనంసాక్షి)**
మండల కేంద్రంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టొబాకో ఫ్రీ స్కూల్స్ పొగాకు రహిత పాఠశాలల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పొగాకు రహిత సమాజం కొరకు ప్లకార్డులు చేత పట్టుకుని,నినాదాలు చేస్తూ విద్యార్థిని విద్యార్థులు భారీగా ర్యాలీ నిర్వహించారు, ఇందులో భాగంగా సామూహిక ప్రదేశాల్లో విద్యార్థులచే నుక్కడ్ నాటికలు, చిత్రలేఖన పోటీలు నిర్వహించడమైనది.ఈ సందర్భంగా మండల విద్యాధికారి జి సురేష్ మాట్లాడుతూ పొగాకు యొక్క పర్యవసనాలు గురించి విద్యార్థులు,వారి తల్లిదండ్రులకు పొగాకు వినియోగం నష్టాలను వివరించాలని పొగాకుకు ఎవరు బానిస కాకూడదని తెలిపారు. విద్యార్థులందరూ పొగాకు రహిత సమాజం కొరకు పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బిల్లులు మంజూరు చేయాలి




**పాపన్నపేట, జూలై 26 (జనంసాక్షి) :**
రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు వెంటనే పిఆర్సీని ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. శనివారం మండల పరిధిలోని వివిధ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర కమిటీ సభ్యులు భీమ్లా,జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, భూషణం మాట్లాడారు.పెండింగ్ బిల్లులు, రిటైర్డ్ ఉద్యోగులకు అన్ని చెల్లింపులు, జిపిఎఫ్, టిఎస్ జిఎల్ఐ బిల్లులు మంజూరు చేయాలన్నారు. ఈసందర్భంగా టీఎస్ యుటిఎఫ్ నాయకులు శ్రవణ్, నాయుడు, రఫీక్, పవన్ తదితరులు ఉన్నారు.

## అన్ని దానాల కన్న విద్యాదానం మిన్న

**- ఎంపీపీఎస్ హెచ్ఎం మెడిచెల్మి అయోధ్య**

**- శ్రీషిర్డీసాయి బాబా టెంపుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ**

**చేర్యాల జూలై 26 (జనంసాక్షి) :** అన్ని దానాల కన్నా విద్యాదానం గొప్పదని ఆకునూరు ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు మేడిచేల్మి అయోధ్య అన్నారు. శనివారం చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు శ్రీ షిరిడి సాయిబాబా టెంపుల్ ట్రస్ట్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులైన ఎల్ కేజీ,యూకేజీ, 1,2 తరగతి విద్యార్థులకు 28వేల విలువ వేసి పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా హెచ్ఎం అయోధ్యా మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యానభ్యసించే పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్యలో మరింత రాణించడానికి తమ పాఠశాలను ఎంపిక చేసుకుని సుమారు రూ.28 వేల విలువ చేసే పాఠ్యపుస్తకాలు పంపిణి చేయడం అభినందనీయమన్నారు. పాఠశాల తరపున శ్రీ షిర్డీ సాయి బాబా టెంపుల్ ట్రస్ట్ హైదరాబాద్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల చైర్మన్ తోర్ల రాజేశ్వరి, ఏఏపీసీ సభ్యులు అందె అశోక్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీ.వెంకటేశం, ఉపాధ్యాయులు నాగిల్ల శ్యామ్ సుందర్ రెడ్డి, ఉప్పల ప్రేమ్ కుమార్, రాధాబాయ్, దాసరి సమ్మయ్య, సరోజినీదేవి తదితరులు పాల్గొన్నారు.





## కమలాయపల్లిలో కాంగ్రెస్ సన్నాహక సమావేశం

**చేర్యాల జులై 26 (జనంసాక్షి):** చేర్యాల మండలంలోని కమలాయపల్లిలో శనివారం కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా బ్లాక్ కాంగ్రెస్ చేర్యాల మండల అధ్యక్షులు మంజ మల్లేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ము రవి హాజరై మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమా నికి అంకితంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బైతి శ్రీను, భైరగోని భాను, రంగు శివశంకర్, ముస్త్యాల యాదగిరి, మైనార్టీ నాయకులు ఖలీమ్ పాషా, కొలుపుల యాదగిరి, మండల సోషల్ మీడియా కో-కన్వీనర్ విక్రమ్ సొంటే పాల్గొన్నారు. అలాగే వజరోజు శంకరాచారి, మల్లేష్, రాజేష్, స్వామి, బాలయ్య తదితర పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుసునూరు రాగాపూర్ రోడ్డు మూసివేత

- ఎస్సై చైతన్య కిరణ్




**రాయికోడు,జూలై 26,(జనం సాక్షి)** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండలంలోని కుసునూరు వాగు వద్ద కల్వర్టు ధ్వంసం కావడంతో ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. కల్వర్టు కూలిపోవడంతో రైకోడ్ ఎస్సై చైతన్య కిరణ్ మండల సర్పంచ్ ఫోరం మాజీ అధ్యక్షులు సతీష్ ల ఆధ్వర్యంలో రాయికోడు చౌరస్తాలో రోడ్డును శనివారం తాత్కాలికంగా మూసివేశారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు వర్షాలపరంగా ఏ సమస్య వచ్చినా సంబంధిత పోలీస్ స్టేషన్ నెంబర్ కు కాల్ చేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బందితో పాటు కుసునూరు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన కేంద్ర బృందం

**నిజాంపేట్ జులై 26 (జనం సాక్షి) :** నిజాంపేట్ మండలంలోని రాంరెడ్డిపేట్, బాచేపల్లిలో, కేంద్ర బృందం హాజరై, ఎన్ఆర్ఈజీఎస్ పనులు పరిశీలించారు. పెన్షన్, డ్వాక్రా గ్రూపులో లోనే ద్వారా లబ్ధి పొందిన వారి వివరాలు, హౌసింగ్ స్కీమ్స్, ద్వారా లబ్ధి పొందిన వివరాలు గ్రామం పంచాయతీ పరిధిలో అన్ని రికార్డ్స్ పరిశీలించారు. ఎన్ఆర్ఈజీఎస్ లేబర్ జాబ్ కార్డు వెరిఫికేషన్, ఐకేపీ స్కీమ్స్ ద్వారా రుణాలు మంజూరి వివరాలు మొత్తం 25 మంది లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం నుండి అందుతున్న బెనిఫిట్ వారికి బిజివనో పాదికి ఎలా ఉపాధికి ఎలా ఉపయోగం అవుతుంది అనే అంశాలు అన్ని వివరాలు అడిగి తెలుసు కున్నారు. కార్యక్రమంలో అధికారులు, సురరంజనరెడ్డి, సాదిక్ అలి, ఎంపీడీఓ. సంగ్రామ్ ఎంపీవో, ఏఈ ప్రేమ అందరు, మాజీ ఎంపీటీసీ కృష్ణ, గ్రామం ప్రజలు మహిళలు. పెన్షన్ దారులు పాల్గొన్నారు.



# రూ.7 లక్షల 50 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

### టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి



**శివ్వంపేట జూలై 26 జనంసాక్షి :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం జనరంజకమైన పాలన అందిస్తుందని, ప్రతి ఒక్కరి సంక్షేమానికి ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి స్పష్టం చేశారు. శివ్వంపేట మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 20 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.7,50,000 లక్షల విలువైన చెక్కులను మండల కేంద్రమైన శివంపేటలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పులిమామిడి నవీన్ గుప్తా నివాసంలో లబ్దిదారులకు శనివారం రాజిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం అందించడమే తమ లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు అండగా నిలవడం నా కర్తవ్యంగా భావిస్తున్నానని, నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడం నా అదృష్టమన్నారు. ఇలాంటి సహాయ, సహకార సేవా కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయని రాజిరెడ్డి గుర్తు చేశారు. ఆ తర్వాత ఆర్థిక సహాయాన్ని స్వీకరించిన లబ్దిదారులు మాట్లాడుతూ తమ కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించడంలో ఇది ఎంతగానో తోడ్పడుతుందని తెలిపారు. అనంతరం వారు రాష్ట్ర ప్రభుత్వానికి, ఆవుల రాజిరెడ్డి లకు వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్ రాంరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు కమల పూల్ సింగ్, సుధీర్ రెడ్డి, లక్ష్మీకాంతారావు, వారాల గణేష్, పుట్ట మహేందర్, బనగారి శ్రీనివాస్, ఆనంద్ గుప్తా, నారాయణ గౌడ్, సయ్యద్ దావూద్, గౌరీ శంకర్, అయ్యగారి యాదగిరి, సత్తయ్య, ఈసారపు శ్రీనివాస్ గౌడ్ లతో పాటు లబ్దిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజనర్సింహ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

**అల్లాదుర్గం జూలై 26 (జనం సాక్షి)** మండల పరిధిలోని చేవెళ్ల గ్రామానికి చెందిన మంగలి నర్సింలు ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. చేవెళ్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు బి చంద్రశేఖర్ తదితరులు ఈ విషయాన్ని రాజ నర్సింహ ఫౌండేషన్ చైర్మెన్ త్రిష కు తెలియజేయగా నర్సింలు మరణం చాలా బాధాకరమని వారి కుటుంబానికి తీరని లోటని అని ఆమె విచారం వ్యక్తం చేశారు. ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ, దామోదర రాజనర్సింహ కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ధైర్యం చెబుతూ రాజనర్సింహ ఫౌండేషన్ ద్వారా వారి కుటుంబానికి 25,000 ఇరవై ఐదువేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు త్వరలో వారి కుటుంబాన్ని కలిసి పరామర్శిస్తానని ఆమె తెలియజేశారు. మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్, పి రమేష్, మంగలి



శంకరయ్య,సి హెచ్ రవి, బి రాజు, వి నర్సయ్య ,ఎం గోపాల్, బి సంగన్న తదితరులు పాల్గొన్నారు. ఆర్థిక సాయం అందజేసినందుకు రాజనర్సింహ ఫౌండేషన్, త్రిషమ్మకు గ్రామ కాంగ్రెస్ పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**నంగునూర్, జూలై 26, (జనం సాక్షి)** యువత మత్తు పదార్థాలు , గంజాయి ,డ్రగ్స్ లకు దూరంగా ఉండాలని ,బానిస కావద్దని రాజగోపాల్పేట, ఎ ఎస్సై పోలీస్, సిబ్బంది అన్నారు. మండల పరిధిలో నీ నర్మేట గ్రామంలో శనివారం రోజు గ్రామంలో విసిట్ చేసి కిరాణా షాప్ లలో తనిఖీ చేసి, యువతకు , గ్రామస్తులకు గంజాయి, డ్రగ్స్ ,జూదం ,ఆన్లైన్ గేమ్, సైబర్ క్రైమ్, లోన్ ఆప్ పలు విషయాలపై అవగాహన కల్పించి, ఎవరు కూడా బానిస కావద్దని, అమ్మ వద్దని కఠిన చర్యలు తీసుకుంటాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ పోలీస్ సిబ్బంది రంగారెడ్డి, యాదవ రెడ్డి రమేష్, మాజీ ఎంపిటిసి బాబు, గ్రామస్తులు ,యువత తదితరులు పాల్గొన్నారు.

## అత్యధిక వర్షాలతో అప్రమత్తంగా ఉండండి

- హద్నూర్ ఎస్సై డి.సుజిత్

**న్యాల్ కల్, జూలై 26, (జనం సాక్షి) :** గత ఐదు రోజులుగా మండలంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలతో పాటు వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రైతులు, ప్రజానీకం మరింత అప్రమత్తంగా ఉండాలని, ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన భారీ మూల్యం తప్పదని మండలంలోని హద్నూర్ ఎస్ఐ డి.సుజిత్ హెచ్చరించారు. జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశం మేరకు శనివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. అధిక వర్షాలతో వాగులు, వంకలు, కుంటలు ఉధృతంగా ప్రవహిస్తున్న వేళ అటుగా వెళ్లడం, ప్రయాణాలు సాగించడం సరికాదని సూచించారు. మండలంలోని పలు పంచాయతీ రాజ్, జిల్లా పరిషత్ రోడ్డు మార్గాన ప్రయాణం సాగించడం ఎంత మాత్రం సరికాదన్నారు. ప్రధానంగా రాఘవపూర్ - కుసునూర్, చాల్కి - చీకుర్తి, రేజింతల్ - ఎల్గోయి, అత్నూర్ - డప్పూర్, తదితర రోడ్డు మార్గంలో ప్రయాణించే ప్రయాణికులు, వాహన చోదకులు మరింతగా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గంటల తరబడి కురుస్తున్న వర్షాలతో పురాతన, శిథిలమైన ఇండ్లు కూలిపోయే ఆస్కారం అధికంగా ఉన్నట్లు ఏమాత్రం అనుమానం వచ్చిన వెంటనే ఖాళీ చేయాలని, అలాంటి వారికోసం ప్రత్యేకంగా గ్రామ




పంచాయతీ కార్యదర్శుల ద్వారా తాత్కాలిక నివాసాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రమాదకర పరిస్థితుల్లో ప్రజలు వెంటనే 100 / 112 కు సమాచారం ఇవ్వాలని ఎస్సై సూచించారు. లేనిచో 8712656769, 8712661850 కు సమాచారం ఇవ్వాలని కోరారు. మండలంలో జూన్ నెలలో సాధారణ వర్షపాతం 119.5 మిల్లీ మీటర్లకు గాను కేవలం 53.1 మిల్లీమీటర్ల వర్షం కురిసిందని, ఐతే జూలై మాసంలో మాత్రం ఈ నెల 26, శనివారం నాటికి సాధారణ వర్షపాతం 152.8 మిల్లీ మీటర్లకు గాను 241.7 మిల్లీమీటర్ల వర్షం కురిసిందన్నారు. సాధారణ వర్షపాతం కంటే 58.2 మిల్లీ మీటర్ల మేర వర్షం అధికంగా కురవడంతో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సుజిత్ సూచించారు.

## బీసీ బిల్లు ఆమోదించాలి

- బీసీ సంఘం భువనగిరి పార్లమెంట్ ఇంచార్జి అంబటి అంజయ్య గౌడ్

**చేర్యాల జులై 26 (జనంసాక్షి):** ప్రస్తుత పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లోనే బీసీ బిల్లును ఆమోదించాలని బీసీ సంఘం భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి అంబటి అంజయ్య గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, జనాభా ప్రాతిపదికన బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరారు. విద్య, ఉద్యోగాలలో బీసీలకు అవకాశాలు కల్పించాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు జరిగేలా చూడాలని పేర్కొన్నారు.



# ఆశా వర్కర్లు మహిళా చట్టాల పట్ల అవగాహన ఉండాలి

### - జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి ఇందిర




**జడ్చర్ల, జులై 26 (జనం సాక్షి):**
ఆశా వర్కర్లు మహిళా చట్టాల గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యమని, మహిళల హక్కులను కాపాడడానికి, వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, సమాజంలో సాధికారత కల్పించడానికి మహిళా చట్టాలు ఉపయోగ పడతాయని జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి డి. ఇందిర అన్నారు. జడ్చర్ల అంబేద్కర్ కళాభవన్‌లో శనివారం జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి ఇందిర, జడ్చర్ల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జె. నిహారిక హాజరై మాట్లాడారు. సందర్భంగా జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శి ఇందిర మాట్లాడుతూ ఆశా వర్కర్‌లు మహిళా చట్టాలను తెలుసుకోవడం వలన గృహహింస నుండి మహిళలను రక్షించడానికి, గృహ హింసకు గురైన మహిళలకు సహాయం చేయడానికి, వరకట్నం, బాల్య వివాహాలు వంటివి అరికట్టడానికి ఉపయోగ పడుతుందని తెలిపి ఆశా వర్కర్లకు మహిళా చట్టాలపై పూర్తి అవగాహన కల్పించారు. జడ్చర్ల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జె. నిహారిక మాట్లాడుతూ బాధితులకు న్యాయ సేవా సంస్థ ద్వారా కలిగే ప్రయోజనాలు, న్యాయ సంస్థ యొక్క విధులు, కార్యకలాపాలు గురించి వివరంగా తెలిపి, ఆశా వర్కర్లు సమాజంలో అన్యాయానికి గురైన వారికి, బాధితులకు అండగా నిలబడి వారికి తక్షణ సహాయం అందించాలని, అందుకు న్యాయ సేవా సంస్థ, మండల న్యాయ సేవా సంస్థలను సంప్రదించి తక్షణ సహాయం అందించాలని తెలిపారు. మండల వైద్యాధికారి ని డాక్టర్ మనుప్రియ మాట్లాడుతూ ఆశా వర్కర్లు ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో గంగాపూర్ వైద్యాధికారి ప్రతాప్ చౌహన్, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు మాలిక్ షాకీర్, ప్రశాంత్, పాండు కుమార్, ఖాజా ఇష్తిఖర్, రమేష్, హాజీ, శంకర చారి, రాములు, పురుషోత్తం రావు, విజయలక్ష్మి, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 30న ఉచిత మెగా ఆరోగ్య శిబిరం




**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**
లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణ్ పేట్ యశోద కేర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదిన పాత గంజ్ లోగల యశోద కేర్ హాస్పిటల్‌లో ఉదయం 9గంటలనుండి సాయంత్రం 4గంటల వరకు జనరల్ సర్జరీ, స్త్రీ వైద్యం పై నిర్వహించే ఉచిత మెగా వైద్య శిభిరాన్ని జిల్లాప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ డిస్టిక్ పాస్ట్ గవర్నర్ హరి నారాయణ్ బట్టడ్ కోరారు. అంతకు ముందు మెగా వైద్య శిభిరం కరపత్రన్ని ఆవిష్కరించి ఆయన మాట్లాడుతు శస్త్రచికిత్స నిపుణులు రాజ్ కుమార్ మంచల స్త్రీల ఆరోగ్యనిపుణురాలు ప్రీతి రెడ్డి పర్య వేక్షణలో శస్త్ర చికిత్స స్త్రీ వైద్యానికి సంబందించిన వారికి ఉచితంగా చికిత్స సలహాలుతోపాటు రక్తపరీక్షలు ఇతర డయాగ్నో స్టిక్ పరీక్ష లతో పాటు ఆల్ట్రాసౌండ్ స్కాన్ శస్త్ర చికిత్సకు అవసరమాయ్యే స్కానింగ్ లు ఉచితంగా చేసి మందులు పంపిణి చేయనున్నట్లు తెలిపారు. ఈకార్య క్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి సాయినాథ్ జనార్ధన్ సదానంద్ చారి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.




# వరి తెగులుపై రైతులకు అవగాహన

**మక్తల్, జూలై 26 (జనంసాక్షి)**
వరి పంటలో కలుపు నివారణ ముందుగా గుర్తించి చర్యలు చేపడితే మంచి దిగుబడి సాధ్యమని ఏరియా జనరల్ మేనేజర్ అనిల్ కుమార్ సూచించారు. మక్తల్ మండలంలోని పస్పుల గ్రామ రైతు వేదికలో నాగార్జున కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు వరి పంటపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. వరి సాగులో కలుపు నియంత్రణ కు ఉపయోగించాల్సిన మందులు పాటించాల్సిన పద్దతులు నీటి యాజమాన్యత అలాగే వరి సాగు లో తెగుళ్లు రాకుండా ముందుగా ఉపయోగించాల్సిన మందులు తీసుకోవల్సిన జాగ్రతలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ పూర్ణచంద్ర రెడ్డి, ఆశప్ప, రాజేంద్ర ప్రసాద్, రవి, లక్ష్మీకాంత రెడ్డి, భరతసింహ రెడ్డి, పట్వారీ అంజి , ఏరియా జనరల్ మేనేజర్ అనిల్, సీనియర్ రీజినల్ మానేజర్ కిశోర్ , దినేశ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వాగులపై బ్రిడ్జిలు నిర్మించాలి

**మక్తల్, జూలై 26 (జనంసాక్షి) :** వర్షాకాలంలో బారీ వర్షాలు పడ్డాయి అంటే చాలు బిజ్వార్, అవుసలోని పల్లి, పెద్దజట్రం, పాత పల్లి, కొత్తపల్లి, పులిమామిడి గ్రామాల ప్రయాణికులు, విద్యార్థులు గుండె పగులుతున్నారు. ఎందుకంటే ఆ మార్గాలలో వర్షం బారీగా కురిస్తే వాగులు దాటక బస్సులు రోడ్లపైనే ఆపుతారు. నిన్న రాత్రి అవుసలోని పల్లి తర్వాత బిజ్వార్ మీదుగా వెళ్లే పెద్దజట్రం-నర్వ బస్ రాత్రి 7-45 ప్రాంతంలో వాగు దాటదు అని రోడ్డు పైనే ఆపినాడు.మహిళలు, పాఠశాల విద్యార్థులు, ప్రయాణికులు వాగు దాటి నడుచుకుంటూ వారి వారి గ్రామాలకు వెళ్ళారు. ఒకవేళ వాగుదాటే క్రమంలో ప్రమాదవశాత్తు కొట్టుకొని పోతే ప్రక్కనే ఉన్న చెరువులోకి పోయి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది. కావున వెంటనే ఆఆ గ్రామాల మధ్యలో ఉన్న వాగులపై బ్రిడ్జిలు నిర్మించాలని సామాజిక కార్యకర్త హెచ్.నర్సింహా, ప్రజలు డిమాండ్ చేశారు.






# ప్రభుత్వ జూనియర్ కళాశాల, పాత బిల్డింగ్‌ను కూల్చివేయాలి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**
ప్రభుత్వ జూనియర్ కళాశాల, పాత బిల్డింగ్‌ను కూల్చివేయాలని (పిడిఎస్ యు) జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్,జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల,పాత బిల్డింగ్ ను పడగొట్టాలని,(పి.డి.ఎస్.యు) ఆధ్వర్యంలో సెంటర్ చౌక్‌లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా (పి.డి.ఎస్.యు.) జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్, జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ గత దశాబ్దాలుగా నారాయణపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల కొనసాగుతున్నది. ఆ బిల్డింగ్ పాతది కావడంతో కొన్ని క్లాస్ రూమ్స్ పెచ్చులు ఊడిపోవడంతో నూతనంగా గత 3 సంవత్సరాల కింద కొత్తగా కొన్ని క్లాస్ రూములను నిర్మాణం చేశారు. కానీ ఇప్పటికి కొన్ని క్లాసులు ఆ పాత బిల్డింగ్‌లోనే కొనసాగుతూ ఉన్నాయి. ఈ పాత బిల్డింగ్‌ని పడగొట్టాలని గతంలో స్థానిక ఎమ్మెల్యేకు, జిల్లా కలెక్టర్‌కు రాతపూర్వకంగా వినతిపత్రం కూడా ఇవ్వడం జరిగింది. దానికి అమౌంట్ కూడా శాంక్షన్ అయినావని త్వరలోనే వర్క్ స్టార్ట్ చేస్తామని చెప్పారు. నేటికి దాని ఊసే లేదు, విద్యార్థులకు మూత్రశాలలు, మరుగుదొడ్లు కూడా లేని పరిస్థితి ఉందని అన్నారు. వెంటనే అధికారులకు స్పందించి పాత బిల్డింగ్‌ని కూల్చివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో (పి.డి.ఎస్.యు)జిల్లా కోశాధికారి మహేష్,జిల్లా నాయకులు నందిని,సురేష్, కళాశాల అధ్యక్షుడు దత్తు, కార్యదర్శి స్వప్న, నాయకులు సుధాకర్,వెంకటేష్,వైశాలి,నవీనా,బాను ప్రియా,రాజేష్,హేమలత,అనిత, తార,ప్రశాంత్, అరుణ్, లింగేష్, మహేష్,అనిల్ తోపాటు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల కు కంప్యూటర్లను అందచేసిన దాతలు మహేందర్ రెడ్డి, నారా సంతోష్



**ఖిల్లా ఘనపురం 26, జులై (జనం సాక్షి) :**
ఖిల్లా ఘనపురం మండల పరిధిలోని ఆముదం బండ తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు శనివారం దాతలు మహేందర్ రెడ్డి,నారా సంతోష్ లు రెండు కంప్యూటర్లను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి ,విద్యార్థుల సమక్షంలో అందచేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని ఆలోచనతో చిన్న వయసు నుంచి కంప్యూటర్ పరిజ్ఞానం ప్రతి విద్యార్థికి అవసరం అని పాఠశాల కు రెండు కంప్యూటర్లను దాతలు అందజేయడం జరిగింది అని అన్నరు కంప్యూటర్లను అందచేసిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

# మాజీ సైనికులతో కార్గిల్ దినోత్సవం

**రాజాపూర్, జులై26(జనంసాక్షి) :**
తెలంగాణ రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షుడు రామచంద్ర రావు కార్గిల్ దినోత్సవం సందర్భంగా రాజాపూర్ మండల బీజేపీ నాయకులు ఏర్పాటు చేసిన మాజీ సైనికుల సన్మాన సభకు ముఖ్య అతిధి గా పాల్గొని, మాజీ సైనికులను సన్మానించారు. సైనికుల త్యాగాలు మరవలేనివని, భారత ఆర్మీ దేశానికి రక్షణ వారిని గౌరవించడం దేశ పౌరుల బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యులు డీకే అరుణమ్మ, జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రాపోతుల శ్రీనివాస్ గౌడ్, పద్మజా రెడ్డి, తిరుపతి, ఆనంద్ తదితరులు పాల్గొనడం జరిగింది.





# కీచక ఉపాధ్యాయునిపై పిర్యాదు చేసిన ఏబీవీపీ కార్యకర్తలు

**రాజాపూర్, జులై 26 (జనంసాక్షి) :**
రాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు బాండేకర్ శ్రీనివాస్ రావు విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని, గత రెండు సంవత్సరాలుగా విద్యార్థినులను ఒకలా, బాలురను ఒకలా చూసేవాడని, శ్రీనివాస్ వికృత చేష్టలు భరించలేని విద్యార్థులు ఏబీవీపీ కార్యకర్తల సహకారంతో ఎంఇఓ సుధకార్‌కు రాజాపూర్ జడ్పీహెచ్ఎస్ ఇంచార్జ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌ను వెంటనే విధుల నుండి తొలగించి విచారణ చేపట్టాలని, అతని వికృత చేష్టలకు తగిన శిక్ష పడేల చర్యలు తీసుకోవాలని పిర్యాదు చేశారు. శ్రీనివాస్‌ను సస్పెండ్ చేయాలని పాఠశాల గేటు ముందు ఏబీవీపీ కార్యకర్తలు, విద్యార్థులు కొంత సమయం ధర్నా నిర్వహించారు.

# గోలపల్లి వాగుపై కొత్త బ్రిడ్జి నిర్మించాలి

**- ధర్మ సమాజ్ పార్టీ డిమాండ్**

**మక్తల్, జూలై 26 (జనంసాక్షి) :**

నారాయణపేట జిల్లా మక్తల్ మండలం, గోలపల్లి వాగు వద్ద నూతన బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని ధర్మ సమాజ్ పార్టీ నారాయణపేట జిల్లా కన్వీనర్ గువ్వల శివరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మక్తల్ నుండి మంథన్‌గోడ్, ఆత్మకూర్ నుండి వనపర్తి జిల్లాకు వెళ్లే రహదారి మార్గంలో గోలపల్లి వాగు వద్ద ఉన్న ప్రస్తుత వంతెనపై భారీ వర్షాలు కురిసినప్పుడు వర్షపు నీరు అధిక మొత్తంలో ప్రవహించడం వల్ల ప్రయాణికుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని తెలిపారు. కొన్ని సందర్భాల్లో అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు ఆసుపత్రికి వెళ్ళడానికి కూడా ఇబ్బందులు పడుతున్నారని, గతంలో ఇక్కడ వర్షపు నీరు అధికంగా పారడం వల్ల ఒకరిద్దరు ఆసుపత్రికి వెళ్లలేక, అంబులెన్స్ ప్రజల దగ్గరకు రాలేక మరణించిన సంఘటనలు కూడా ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని మక్తల్ నియోజకవర్గ స్థానిక ఎమ్మెల్యే, ఆర్ అండ్ బి అధికారులు, ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి, ప్రయాణికుల సౌకర్యార్థం నూతన బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన బడ్జెట్‌ను కేటాయించి, బ్రిడ్జిని నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్మ సమాజ్ పార్టీ మంథన్‌గోడ్ గ్రామ ముఖ్య కార్యదర్శి సురేష్ పాల్గొన్నారు.

# నేటి విద్యార్థులు దేశ సేవకు పునరంకితం కావాలి

**- స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్**

**హుస్నాబాద్, జూలై 26 (జనంసాక్షి) :** నేటి విద్యార్థులు దేశ సేవకు పునరంకితం కావాలని ప్రముఖ సంఘ సేవకులు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం పట్టణంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో కార్గిల్ విజయ్ దివాస్ వేడుకలు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దేశం కోసం వీర మరణం పొందిన సైనికులను స్మరిస్తూ వారి చేసిన సేవలను కొనియాడారు. వీర జవాన్ల త్యాగాలు మరవరాని అని పేర్కొన్నారు. కార్గిల్ విజయ్ దివాసును దేశంలో ప్రతి ఒక్కరు సైనిక బలగాలకు వందనాలు తెలుపాలని,విద్యార్థులు అంతా కూడా జాతీయ భావాలు దేశభక్తి సంస్కృతి సాంప్రదాయాలు విద్యార్థులు యువత పునికి పుచ్చుకోవాలని ఆకాంక్షించారు.




# ఘనంగా ముగిసిన భజన సప్తాహం

## పాదయాత్రతో పవిత్ర కృష్ణా జలాలతో అభిషేకాలు

**మల్దకల్ జూలై 26(జనంసాక్షి)**
ఆదిశిల క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గత శనివారం నుండి నిర్వహించిన భజన సప్తాహం శనివారంతో ఘనంగా ముగిసింది. జోగులాంబ గద్వాల జిల్లాలోని పలు గ్రామాల భజన మండలి భక్తులు పాల్గొని దైవ నామ సంకీర్తనలు ఆలపించి సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ పలువురు స్వామివారి సేవలో తరించారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం కృష్ణా నది జలాలతో పాదయాత్ర ద్వారా మల్దకల్ గ్రామానికి చేరుకున్న వాల్మీకి పూజారులు అర్చకులు దేవత విగ్రహాలకు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో మూలవిరాట్యుతో పాటు గోవిందరాజస్వామి ఆంజనేయ స్వామి శివాలయంలో అభిషేకం నిర్వహించి మంగళ నీరాజనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో



ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి,పట్వారి అరవిందరావు, మధుసూదనాచారి, చంద్రశేఖర్ రావు గ్రామస్తులు భక్తులు భజన మండలి సభ్యులు పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం భజన మండలి సభ్యులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సప్తాహ భజనకు సహకరించిన భజన మండలి సభ్యులు అన్నదాన దాతలు గ్రామస్తులు భక్తులకు దేవాలయ సిబ్బందికి ఆలయ సిబ్బందికి



యోగేశ్వర భజన కళాకారుల సమితి అధ్యక్షుడు ప్రసాద్ చారి, హార్మోనిస్ట్ పచర్ల రాఘవేంద్ర చారికి చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సప్తహభజన భక్తాదులకుచివరి రోజు శేషంపల్లి గ్రామానికి చెందిన బి.ఎన్. నరసింహులు అన్నదానం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, మధుసూదన్ రెడ్డి, రామచంద్రారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ పోలోలో జాతీయ స్థాయికి ఎంపికైన రెహమాన్

**ప్రతిభ కనబరిచిన శ్లోక శ్రీవాణి హైస్కూల్ విద్యార్థి**

**సంగారెడ్డి టౌన్ జూలై 26 (జనం సాక్షి)**

సంగారెడ్డి జిల్లా కేంద్రం లోని డిఎస్ఎ స్విమ్మింగ్ పూల్ నుండి మొహమ్మద్ అబ్దుర్ రెహమాన్ సిద్ధిఖ్ వాటర్ పోలోలో జాతీయ స్థాయిలో ఎంపికైనారు. హైదరాబాద్ గచ్చిబౌలి బాలయోగి స్టేడియంలో ఈనెల 19,20 తేదిలలో 10వ తెలంగాణ జూనియర్, సబ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జాతీయ స్థాయికి ఎంపికలను నిర్వహించారు. వివిధ విభాగాలలో, వాటర్ పోలో లో జాతీయ స్థాయికి ఎంపికైన స్విమర్స్ కు తెలంగాణ స్విమ్మింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఉమేష్ అభినందనలు తెలియజేశారు. ఈ ఎంపికలలో సంగారెడ్డి జిల్లా నుండి వాటర్ పోలలో బాలల విభాగం నుండి మహమ్మద్ అబ్దుర్ రెహమాన్ సిద్ధిఖ్ ఎంపికైనారు. వచ్చేనెల ఆగస్టు 4 నుండి 8 తేదీల వరకు బెంగళూరులో జరిగే 51వ జూనియర్ నేషనల్ ఆక్వేటిక్ ఛాంపియన్షిప్ 2025 వాటర్ ఫోలో జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారని సంగారెడ్డి జిల్లా స్విమ్మింగ్ ఇంచార్జ శేషు కుమార్ తెలిపారు. డివైఎస్ఓ కాసీం బేగ్ అభినందనలు తెలుపుతూ మునుముందు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ఇంచార్జ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ నాగ నిర్మల



**సంగారెడ్డి, జులై 26( జనం సాక్షి)**
ఇంచార్జ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ నాగ నిర్మల ఎంబిబిఎస్ డిజిఓ శనివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో భానుర్ మెడికల్ ఆఫీసర్ గా, డిప్యూటీ డిఎంహెచ్ సదాశివపేట, పిఓ ఎంసీహెచ్‌గా సంగారెడ్డి జిల్లాలో పని చేశారు. ఇంతకు ముందు ఇన్చార్జి డీఎంహెచ్ఓగా పనిచేసిన డాక్టర్ జి. గాయత్రి దేవి డిప్యూటీ డిఎంహెచ్ఓగా కోహిర్‌కు రెగ్యులర్ పోస్ట్ పై వెళ్లారు. ఈ సందర్భంగా నాగ నిర్మల జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

# కాలేజీ భవనం మంజూరు చేయిస్తా

**- సొంత నిధులతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన రాజిరెడ్డి**

**శివ్వంపేట జూలై 26 జనంసాక్షి:**
పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య పట్ల ఆయన ఉన్న శ్రద్ధ సక్తులే నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి స్పష్టం చేశారు. మండల కేంద్రమైన శివ్వంపేట జూనియర్ కళాశాలలో ఆవుల రాజిరెడ్డి తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను శనివారం మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, శ్రేణులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ విద్యావంతులైన ప్రతి కుటుంబం ఆర్థికంగా సామాజికంగా అన్ని రంగాలలో రాణిస్తుందన్నారు. విద్యార్థులు శ్రద్ధ ఆసక్తులతో లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు వెళ్లాలన్నారు. కళాశాల నిర్వహణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించడంతో పాటు మరుగుదొడ్లు సక్రమంగా లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని విద్యార్థినీలు రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులి మామిడి నవీన్ గుప్తా దృష్టికి తీసుకెళ్లారు. కళాశాల భవన నిర్మాణానికి నిధుల మంజూరుకు తన వంతు కృషి చేస్తానని రాజిరెడ్డి పేర్కొనగా, అలాగే విద్యార్థినీలకు తన సొంత నిధుల నుండి తన తల్లిదండ్రుల



జ్ఞాపకార్థంగా మరుగుదొడ్లు నిర్మాణం చేస్తానని నవీన్ గుప్తా హామీ ఇచ్చారు. అనంతరం కళాశాల సిబ్బంది ఆవుల రాజారెడ్డిని శాలువా తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవీన్ గుప్తా, వెంకట రామిరెడ్డి, లక్ష్మీకాంతం, మాధవ రెడ్డి, కమలా పూల్ సింగ్, వేణుగోపాల్ రెడ్డి, వారాల గణేష్, సుధీర్ రెడ్డి, దావూద్, పుట్ట మహేందర్, కళాశాల లెక్చరర్లు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్ నాయకుడు బక్కారెడ్డి మృతికి ఎమ్మెల్యే నివాళి

**న్యాల్ కల్, జూలై 26, (జనం సాక్షి) :**
మండలంలోని హద్దునూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువ నాయకుడు బక్కారెడ్డి ఆకస్మిక మృతి పట్ల స్థానిక ఎమ్మెల్యే కే.మాణిక్ రావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. శనివారం మృతుడి కుటుంబానికి వెళ్లి పార్థీవ దేహానికి నివాళులు అర్పించారు. అధైర్య పడవద్దని కుటుంబ సభ్యులకు ఓదార్చి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. నివాళులర్పించిన వారిలో పార్టీ మండల అధ్యక్షుడు ఎం.రవీందర్, పార్టీ శ్రేణులు నరసింహారెడ్డి,రాజ్ కుమార్, ప్రవీణ్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, అశోక్ పాటిల్, మహేష్, తదితరులు ఉన్నారు.



# ఫ్రెండ్లీ పోలీస్ సేవలు అందించాలి



సూచించారు. ఆలంపూర్, గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ లను సందర్శించి వాహనాల పార్కింగ్ ప్రదే శాలు, రిసెప్షన్,స్టేషన్ రైటర్,టెక్ టీమ్, ఎస్ హెచ్‌వో, మెన్ రెస్ట్ రూమ్, లాక్ అప్ రూ మ్‌ను తదితర ప్రదేశాలను పరిశీలించారు. స్టేషన్‌లో రోజు వారీగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ,సెంట్రీ రిలీఫ్ బుక్, డ్యూటీ రోస్టర్,విలేజ్ రోస్టర్,ప్రాసెస్ రిజిస్టర్, బీట్ డ్యూటీ బుక్స్, సస్పెక్ట్ చెక్ రిజిస్టర్, సుపీరియర్ ఆఫీసర్స్ విసిటింగ్ బుక్స్, ఫైనల్ రిపోర్ట్స్ తదితర రికార్డ్స్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందితో డి.ఐ.జి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాధ్యతగా విధులు నిర్వహించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ ప్రజల అంచనాలను చేరుకోవాలని అన్నారు.

పోలీస్ స్టేషన్‌ల నందు 5ఎస్‌ను ఎవరి పరిధిలో వారు నిత్యం అమలు అయ్యేటట్లు చూసుకోవాలని, డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24x7 గస్తీ నిర్వ హించాలని, సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకవచ్చి పరిష్కరించు కోవాలని సూచించారు. రౌడీ షీటర్స్, సస్పెక్ట్స్, పాత నేరస్థులపై నిఘా పెట్టాలని సూచించారు.

**జిల్లా పోలీస్ కార్యాలయ తనిఖీలు**

జిల్లా పోలీస్ కార్యాలయ తనిఖీకి వచ్చిన డిఐజి గౌరవ వందనం స్వీకరించిన అనం తరం జిల్లా పోలీస్ కార్యాలయ పరిసరాలను పరిశీలించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ విభాగాలు అయిన ఎస్‌బి, డిసిఆర్‌బి రికార్డులను, ఏ- సెక్షన్, బి- సెక్షన్ విభాగాల రికార్డులను, హెడ్ క్వార్టర్స్‌కు సంభందించిన ప్లాటూన్ రికార్డ్స్, అడ్మిన్ స్టోరీ రికార్డ్స్, బెల్ ఆఫ్ ఆర్మ్స్ ఆయుధాల రికార్డ్స్‌లను, ఏం.టి. సెక్షన్ రికార్డ్స్, హోం గార్డ్స్ రిజిష్టర్‌లను, డాగ్ స్క్వాడ్ రికార్డులను, రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సంధర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో విభాగాల సిబ్బంది పని తీరును ఎస్పీ డి.ఐ.జికి వివరించారు.

కార్యాలయ సిబ్బందితో మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది సర్వీస్‌కు సంబందించి వచ్చే విన్నపాల ఉన్నతాధికారుల ఆదేశాలపై ఎప్పటికపుడు పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు ఎస్పీ తీసుకుంటున్న చర్యలపై డి.ఐ.జి సంతృపి వ్యక్తం చేశారు. తెలంగాణ వనమాహోత్సవం కార్యక్రమం లో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంతో పాటు అలంపూర్ సర్కిల్ కార్యాలయం,అలంపూర్ , గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ తో కలిసి మొక్కలు నాటారు.అలాగే ప్రతి పోలిశాఖ భూములలో ,పోలీస్ స్టేషన్ అవరణంలో వనమాహోత్సవంలో భాగంగా విరివిగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్పీ వై.మొగులయ్య, జిల్లా పోలీస్ కార్యాలయ ఏ .ఓ సతీశ్ కుమార్, సాయుధ దళ డి.ఎస్పీ నరేందర్ రావు, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, ఆలంపూర్ ,గద్వాల, శాంతి నగర్ సీఐ లు రవి బాబు, శ్రీనివాస్, టాటా బాబు జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సైలు సిసి లోహిత్ రెడ్డి,జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో జర్నలిస్టు మృతి



**శ్రీరంగాపూర్ జూలై 26 జనం సాక్షి)**

శ్రీరంగాపూర్ మండల కేంద్రానికి చెందిన తోక సురేష్‌లో పెబ్బేరు మండల కేంద్రంలో నూతన గృహం నిర్మాణంలో భాగంగా వాటర్ క్యూరింగ్ చేసే క్రమంలో విద్యుత్ షాక్ గురై దుర్మరణం చెందారు. ఇతను శ్రీరంగాపురం మండలంలో పొలిటికల్ పవర్ దినపత్రిక రిపోర్టర్గా పనిచేస్తు న్నాడు. వారి పార్తివదిహాన్ని వనపర్తి జనరల్ హాస్పిటల్ కు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. విషయాన్ని వనపర్తి టియుడబ్ల్యూ జే (ఐజేయు) అధ్యక్షుడు డి మాధవరావుగారికి తెలియజేయగా జిల్లా కమిటీ సభ్యులు సురేష్ పార్థిహదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి సంతాపం ప్రకటించి వారి ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి అండగా ఉంటామని వనపర్తి జిల్లా అధ్యక్షుడు డీ మాధవరావు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డి మాధవరావు, నియోజకవర్గ అధ్యక్షులు బెక్కరి విజయకుమార్, పట్టణ అధ్యక్షులు తైలం అరుణ్ రాజ్ వైద్యులతో మాట్లాడి పోస్టుమార్టం సంబంధించిన కార్యక్రమాన్ని పూర్తి చేయించారు. వారికి శ్రీరంగాపురం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రంగస్వామి నాయుడు, కార్యవర్గ సభ్యులు నీరుగంటి వెంకటేష్ గౌడ్, బాలరాజు, కిట్టు స్వామి,వేణుగోపాల్, శివసాగర్ బి శ్రీనివాసులు, హరీష్ గౌడ్, నరేష్ గౌడ్, నరేష్ నారాయణ,మద్దిలేటి, సభ్యులు సురేష్ కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

## తోకల సురేష్ టీయూడబ్ల్యూజే (ఐజేయు) నాయకుల అంతిమ వీడ్కోలు



**వనపర్తి /పెబ్బేరు జూలై 26 జనంసాక్షి**

శ్రీరంగాపూర్ మండలం పొలిటికల్ పవర్ రిపోర్టర్గా పనిచేస్తున్నటువంటి తోకల సురేష్ ఉదయం కరెంటు షాక్ తో మరణించడంతో టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకులు, పెబ్బేరు, శ్రీరంగాపూర్ ప్రెస్ క్లబ్ సభ్యులు ఆయన అంతిమయాత్రలో పాల్గొని వీడ్కోలు పలికారు. యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి. మాధవరావు,బి. రాజు, తదితర సభ్యులు సురేష్ భార్య ఉమను, కుటుంబ సభ్యులను పరామర్శి ంచారు. అతడి మృతికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ శ్రద్ధాంజలి ఘటించారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సురేష్ కుమారులకు ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలతో మాట్లాడి వాళ్లకు ఉచిత విద్య అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆర్థిక చేయూతగా రూ. 5 వేల సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో పెబ్బేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, ఎలక్ట్రానిక్ మీడియా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాలవర్థన్, జిల్లా కోశాధికారి మణ్యం, ఉపాధ్యక్షుడు గోరటి రమేష్, నియోజకవర్గ అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శులు విజయ్, బాలరాజు, నాయకులు అరుణ్ రాజు, రవికాంత్, రమేష్, ప్రకాష్, రాజేంద్ర ప్రసాద్, కిరణ్ కుమార్ గౌడ్, వేణు, నరేష్, రంగస్వామి, శివ, తదితరులు పాల్గొన్నారు.



## వరద ప్రాంతాలను గుర్తించి సెక్యూరిటీ సిబ్బందిని నియమించాలి

రిపోర్టు సమర్పించాలని నీటిపారుదల శాఖ అధికారులకు సూచించారు. ముంపుకు గురయ్యే ప్రాంతాలలో ఉన్న ఇండ్లలో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి తాత్కాలిక వసతి సౌకర్యాలు కల్పించాలని అధికారుల కు ఆదేశించారు. ఈ కార్యక్రమ ంలో నీటిపారుదల శాఖ డిఈ బాల గణేష్, సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, తాహసిల్దార్ జయరామ్,పట్టణ సీఐ, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల వ్యాప్తి పట్ల అప్రమత్తం




జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వైద్యశాఖ అధికారులు స్థానిక సంస్థల అధికారులతో సమన్వయం చేసుకుంటూ గతంలో అధిక కేసులు వచ్చిన ప్రాంతాల్లో పారిశుద్ధ నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు, గర్భిణులను వెంటనే సురక్షితంగా జిల్లా ఆసుపత్రికి తరలించాలని అన్నారు. ప్రజలు కాచిన వేడి నీటిని తాగాలని, ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన కోరారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు.

**ఇందిరమ్మ ఇల్లు పరిశీలన :** అనంతరం కలెక్టర్ కొండేర్ గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామానికి మంజూరైన 32 ఇండ్లలో 22 ఇండ్లు బేస్మెంట్ స్థాయిలో నిర్మాణంలో ఉండగా, మిగిలిన 10 ఇండ్లు మార్కింగ్ దశలో ఉన్నాయని అధికారులు కలెక్టర్‌కి వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్,ఇండ్ల నిర్మాణ పనులు మరింత వేగవంతంగా జరగాలని ఆదేశించారు. లబ్ధిదారులను ప్రోత్సహిస్తూ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ నిర్మాణ పథకం ప్రయోజనాలు ప్రజలకు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస రావు, జిల్లా వైద్య అధికారి సిద్దప్ప,డాక్టర్ రాధిక, హౌసింగ్ డి.ఈ శ్రీనివాసులు,పంచాయితీ సెక్రటరీ, ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాతినిధ్యం కల్పించాలి

**చారకొండ, జులై 26 (జనంసాక్షి)**

స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలంటూ స్థానిక సంస్థల ప్రాతినిత్య సాధన కమిటీ ఆధ్వర్యంలో శనివారం నాడు చారకొండ తాసిల్దార్ సునీత ను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో రాజస్థాన్ మరియు తమిళనాడులో మాదిరిగా ప్రాతినిథ్యం కల్పించినట్లయితే వికలాంగుల అభివృద్ధికి అవసరమైన సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతాయని, రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, వికలాంగుల పెన్షన్లను తదితర పథకాలు కోటా ప్రకారం పూర్తిస్థాయిలో వికలాంగులకు అందుతాయని వికలాంగులు ప్రత్యక్షంగా పాలన వ్యవస్థలో భాగ్యస్వాములు కావడం వలన తమ సమస్యలు అధికా రులకు స్పష్టంగా తెలియజేయగలమని వారు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభు త్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సన్నాదం అవుతున్నందున అక్షరమే నిర్ణయం తీసుకుని స్థానిక సంస్థలలో నామినేట్ ద్వారా వికలాంగులను నియమించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కావలి వెంకటయ్య, దివ్యాంగ నాయకులు శేఖర్, సైదులు, గోపయ్య, తదితరులు పాల్గొన్నారు.





# ఎండు గంజాయి పట్టివేత

**సంగారెడ్డి, జులై 26 (జనం సాక్షి)**
అక్రమంగా తరలిస్తున్న ఎండు గంజాయిని టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. శనివారం సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని కంకోల్ టోల్ ప్లాజా వద్ద జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో మొయినాబాద్, లంగర్ హౌస్ కు చెందిన రాకేష్, నాంపల్లి శుభం, ధర్మరాజు సాయికుమార్, పోరంపల్లి శ్రీకాంత్ ఆటోలో బీదర్ నుండి ఎందుకు ఎంజాయ్ తీసుకెళ్తుండగా టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుండి 501 గ్రాముల ఎండు గంజాయి, 4 మొబైల్ ఫోన్స్, స్కూటీ స్వాధీనం చేసుకొని సంగారెడ్డి ఎక్సైజ్ స్టేషన్ కు తరలించారు. అలాగే గోవా నుండి వచ్చే వాహనాలను తనిఖీ చేస్తుండంగా వివిధ బ్రాండ్‌లకి సంబంధించిన (3.30) లిటర్స్ సుంకం చెల్లించని మద్యంను స్వాధీనపరుచుకొని తదుపరి చర్యల నిమిత్తం ఎక్సైజ్ స్టేషన్ సంగారెడ్డి తరలిచారు. దాడులలో సీఐ శంకర్,చంద్ర శేఖర్, ఎస్సైలు హనుమంతు, అనుదీప్,అనిల్, సిబ్బంది పాల్గొన్నారు.

# 31న కలెక్టరేట్ ముందు ధర్నాను విజయవంతం చేయండి : టియుసిఐ

**గద్వాల నడిగడ్డ,జులై 26 (జనం సాక్షి)**
జోగులంబ గద్వాల జిల్లా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కమిటీ సమావేశానికి జిల్లా అధ్యక్షులు హనుమంతు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథి టియుసిఐ రాష్ట్ర అధ్యక్షులు సూర్యం హాజరై తెలంగాణ రాష్ట్రంలో కనీస వేతనాల జీవోలు సవరణలకు నోచుకోవడం లేదనీ అందుకు ఈనెల 31 కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నాలు నిర్వహిస్తున్నామని ధర్నాను జయప్రదం చేయాలని టియుసిఐ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైకోర్టు ఎన్ని డైరెక్షన్లు ఇచ్చిన ప్రభుత్వము పేడచెవిన పెడుతుందనీ, 2022లో విడుదల చేసిన ఐదు కనీస వేతనాలజీవోలకు ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చి గెజిట్ ముద్రించలేదని వారన్నారు. ఈ డిమాండ్లపై 2025 జూలై 31 గురువారం నాడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ధర్నాలు ఊరేగింపులు చేయాలని రాష్ట్ర మహాసభలో పిలుపునివ్వడం జరిగిందనీ,అందులో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లాలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు గ్రామపంచాయతీ, భావననిర్మాణాలు, కేజీబీవీ, పెయింటర్స్, బస్సు డ్రైవర్, మధ్యాహ్న భోజన పథక కార్మికులు, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టి యు సి ఐ జిల్లా కార్యదర్శి చింతరేవుల కృష్ణ, గ్రామపంచాయతీ యూనియన్ అధ్యక్షులు చెనరాములు, గ్రామ పంచాయతీ, పెయింటర్ యూనియన్ సలీం, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు ప్రేమ రాజ్, బీచుపల్లి బస్సు డ్రైవర్ యూనియన్, రంగన్న, మహేశ్వరి, శంకరన్న, మార్లవీడు అనుమంతు, భీమన్న, రాజు, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం

**- ప్రభుత్వ ఆసుపత్రినీ సందర్శించిన ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి**



**శివ్వంపేట జూలై 26 జనంసాక్షి:**
సీజనల్ వ్యాధుల పట్ల వైద్యాధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ అధికారి, ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి శరత్ స్పష్టం చేశారు. మండల కేంద్రమైన శివంపేటలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆయన ఆకస్మికంగా సందర్శించి, ఆస్పత్రి రికార్డులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వైద్యాధికారి, సిబ్బంది హాజరు రిజిస్టార్లను, దవాఖానకు రోజువారీగా పేషెంట్లు ఎంతమంది వస్తున్నారనీ స్థానిక వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు, మందుల నిల్వ గదిని తనిఖీ చేసి కాలం చెల్లిన మందులపై అక్కడ ఉండటంపై వైద్యాధికారి పై అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యాధికారులు సిబ్బందితో కలిసి గ్రామాలలో పర్యటించి డ్రైడే నిర్వహించాలని, గర్భిణులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అదేవిధంగా మందుల కొరత ఉంటే ఉన్నతాధికారులకు సిఫారసు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమయంలో ఆయన వెంట జిల్లా జాయింట్ కలెక్టర్ మెంచు నగేష్, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, డిఎంహెచ్ఓ శ్రీరామ్, డిప్యూటీ డిఎంహెచ్ వో సృజన స్థానిక వైద్యాధికారులు, సిబ్బంది ఉన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి**



**భూత్పూర్ జూలై26 (జనంసాక్షి):** కాంగ్రెస్ పాలనలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నదని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక కెవిఎన్ ఫంక్షన్ హాలులో రేషన్ కార్డ్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే రేషన్ కార్డుల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలకు లబ్ధి పొందాలంటే రేషన్ కార్డు ప్రామాణికం అని, కానీ గత పదేళ్లలో నూతన రేషన్ కార్డులు మంజూరు చేయకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులు పెట్టిందని ఎమ్మెల్యే ఆరోపించారు. ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన మాట మేరకు రేషన్ కార్డులు ఇచ్చి సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజాసంక్షేమం దిశగా పాలన సాగిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అంటూ ప్రజలకు మాయమాటలు చెప్పి చేతులు దులుపుకున్నారని, మన ప్రజా ప్రభుత్వంలో అర్హులైన వారికి మొదటి విడతలో ఇండ్లు మంజూరు చేయడంతో ప్రజలు ఎక్కడికక్కడ ఇండ్ల నిర్మాణాలను చేపట్టారని, త్వరలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. అనంతరం కళ్యాణ లక్ష్మీ,షాది ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.



# నేడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి రాక

**వనపర్తి,జూలై26 (జనంసాక్షి):**
బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రానికి రానున్నారని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్ వెల్లడించారు. శనివారం స్థానిక లక్ష్మి కృష్ణ గార్డెన్స్ బ్యాంకిట్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడు రాంచందర్ రావు గద్వాల నుండి పెబ్బేరు మీదుగా జులై వనపర్తికి వస్తారని, నుంచి మర్రికుంట 1000 ద్విచక్ర వాహనాలతో నగర వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించి ఘనంగా స్వాగతం పలుకుతారని తెలిపారు. అనంతరం లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ 3000 మంది నియోజకవర్గ కార్యకర్తల తో ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందని అన్నారు. ఎంపిటిసి,జడ్పిటిసి స్థానాలకు బిజెపి ఒంటరిగానే పోటీ ఉంటుందని, ఎవరితో లోపాయికారి ఒప్పందం పొత్తు ఉండదని వివరించారు. నిరంజన్ రెడ్డిపై వ్యతిరేకత, చిన్నారెడ్డి, మేఘా రెడ్డి వర్గ విభేదాలు ,కుర్చీ కొట్లాటలు నియోజకవర్గ అభివృద్ధికి ఆటంకంగా మారాయని అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి, జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు,జిల్లా అధ్యక్షులు డి.నారాయణ, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి. శ్రీశైలం, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్, ఉపాధ్యక్షుడు బండారు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# చాకరిమెట్లలో శ్రావణ మాస పూజలు



**శివ్వంపేట జూలై 26 జనంసాక్షి:**
శ్రావణమాసం మొదటి శనివారాన్ని పురస్కరించుకొని శివ్వంపేట మండలం చిన్నగొట్టిముక్ల గ్రామ శివారులోని చాకరిమెట్ల సహకార ఆంజనేయస్వామి స్వామివారినీ వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు దేవాలయంలో స్వామివారికీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు, ప్రముఖులు, అర్చకులు ఆంజనేయస్వామి వారికీ అభిషేకం, అర్చన, మన్యాసుక్త పారాయణం, బిల్వ దళర్చన, ఆకుపూజా, పంచామృతాలతో అభిషేకాలు ప్రత్యేక పూజలు చేపట్టారు. అలాగే వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు సత్యనారాయణ స్వామి వ్రత మండపంలో దంపతులు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను ఆచరించి, వారి మొక్కులు తీర్చుకున్నారు. రామ మందిరంలో స్వామివారి దర్శించుకుని భక్తులు అభిషేకాలు నిర్వహించారు. అన్నదానం చేసిన కొడకంచి బ్రదర్స్ జిల్లాలోని సుప్రసిద్ధ పుణ్య క్షేత్రంగా విరాజి ల్లుతున్న చాకరిమెట్ల సహకార ఆంజనేయస్వామి దేవాలయంలో మండల కేంద్రమైన శివంపేట గ్రామానికి చెందిన కొడకంచి శ్రీనివాస్ గౌడ్, రవీందర్ గౌడ్, నర్సింలు గౌడ్ దంపతులు వారి కుటుంబ సభ్యులతో కలిసి దేవాలయంలో ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయితే ఈ దేవాలయంలో ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో కొడకంచి బ్రదర్స్ అన్నదానం చేయడం ఆనవాయితీ గా వస్తుంది. అందులో భాగంగానే శ్రావణమాసం మొదటి శనివారాన్ని పరిష్కరించుకొని దేవాలయం వద్ద కొడకంచి బ్రదర్స్ భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో దేవస్థానం పౌండర్ చైర్మన్ ఆంజనేయశర్మ, కార్యనిర్వాహణా అధికారి శ్రీనివాస్, ఆలయ పూజారులు శాస్త్రుల దేవాదత్తు శర్మ, దేవి ప్రసాద్ శర్మ, ప్రభురాజాశర్మ, సిబ్బంది రామకృష్ణ లతో పాటుగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఉన్నారు.

# దివంగత మాజీ మంత్రి రాజనర్సింహకు నివాళులు

**రాయికోడు,జులై 27 (జనం సాక్షి) :** రాష్ట్ర వైద్యా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తండ్రి అయిన దివంగత మాజీ గృహ నిర్మాణ శాఖ మంత్రి రాజనర్సింహ వర్ధంతి సందర్భంగా శనివారం ఆయన విగ్రహానికి రాయికోడు మండల కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత మాజీ మంత్రి రాజనర్సింహ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య,మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నర్సింహులు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విదర్శన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఏ ప్రభాకర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్, మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు సతీష్ కుమార్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు జ్ఞానేశ్వర్, రవి పాటిల్, ఆర్ రాజు (కురుమ) సిహెచ్ రాజు, ఒగ్గు విట్టల్ ఉన్నారు.



# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

**పిఆర్‌టియు టీఎస్ జిల్లా అధ్యక్షుడు మదన్మోహన్ యాదవ్**



**భూత్పూర్ జూలై 26(జనంసాక్షి):** ఉపాధ్యాయుల సమస్యలు, పెండింగ్ బిల్లులన్నీ త్వరలో విడుదల కానున్నాయని పిఆర్టీయు టీఎస్ జిల్లా అధ్యక్షుడు మదన్మోహన్ యాదవ్ అన్నారు. ఆసంఘం భూత్పూరు మండల శాఖ చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పదోన్నతులతో కూడిన బదిలీలు పిఆర్టీయు టిఎస్ ప్రాతినిధ్యం మేరకు జరుగనున్నాయని వెల్లడించారు. ప్రతినెల రూ.700 కోట్ల నిధులు ఉద్యోగుల బకాయిల కోసం విడుదల చేస్తామన్న ప్రభుత్వం కేవలం రూ.170కోట్లు మాత్రమే విడుదల చేసి మాటతప్పిందని ఆరోపించారు. ప్రభుత్వం మాట నిలబెట్టుకోక పోతే ఉద్యమించక తప్పదని హెచ్చరించారు. ఈ సందర్భంగా జడ్పీహెచ్ఎస్ భూత్పూర్ ఉపాధ్యాయ బృందం జిల్లా అధ్యక్షుడు మోహన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు బుచ్చారెడ్డిని సన్మానిం చారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్య దర్శి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పని సర్దు బాటు పేరుతో ఉపాధ్యా యులను భయాం దోళనలకు గురిచేస్తున్నారని వెంటనే పని సర్దుబాటు కార్యక్రమాన్ని ఆపాలని డిమాండ్ చేసారు. సంఘ సభ్యత నమోదు లో భాగంగా యూపీఎస్ అమీస్తాపూర్, జెడ్పిహెచ్ఎస్ భూత్పూర్, జడ్పీహెచ్ఎస్ ఎల్కిచెర్ల జడ్.పి. హెచ్.ఎస్ కొత్తమొల్గర, పాత మొల్గర కొత్త కప్పెట పిఎస్ చౌలతాండ, పిఎస్ గోప్లాపూర్ తదితర పాఠశాలలను సందర్శించి భారీగా సభ్యత్వ నమోదు చేయించారు. ఈకార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు బుచ్చారెడ్డి, మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు బాలరాజు, కృష్ణ ,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షు డు సురేష్ రెడ్డి, కొప్పోలు యాదయ్య, సాయి రాం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు నరేందర్, మండల ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత పాటించని హెూటల్‌కు జరిమానా



**జడ్చర్ల, జులై 26 (జనం సాక్షి):** మున్సిపాలిటీ పరిధిలోని నేతాజీ చౌరస్తాలో ఉన్న ఆల్ఫా హెూటల్ యజమాని హెూటల్ లో పరిశు భ్రత పాటించక పోవడం, అపరిశుభ్రత వాతావరణంలో తినుబండారాలు తయారు చేయడంతో శనివారం మున్సిపల్ శానిటరీ ఇన్స్ పెక్టర్ నరేష్ హెూటల్ యజమానికి రూ. 5 వేల జరిమానాను విధించారు. ఈ సందర్భంగా శానిటరీ ఇన్స్ పెక్టర్ నరేష్ మాట్లాడుతూ పరిశుభ్రత పాటించని ఆల్ఫా హెూటల్ యజమానికి జరిమానా విధించడం జరిగిందని, పట్టణంలోని హెూటల్ యజమానులు పరిశుభ్రత పాటించని యెడల చర్యలు తప్పవని, వర్షాకాల నేపథ్యంలో అనుబండరాల పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలని, అపరిశుభ్రంగా తిను బండరాలను అందించి ప్రజలను అస్తవ్యస్తకు గురి చేయవద్దని హెచ్చరించారు. హెూటల్ యజమానులు పరిశుభ్రతను పాటించి, పరిశుభ్రమైన పరిసరాలలో తినుబండరాలను తయారు చేయాలని అన్నారు. కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ కృష్ణారెడ్డి, శానిటరీ జవాన్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడిలో విద్యార్థులకు అసెస్మెంట్ కార్డ్స్

**మహమ్మదాబాద్ జూలై 26 (జనంసాక్షి) :** విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులని ప్రతిరోజు పాఠశాలకు తీసుకురావాలని ఇక్కడ ఆటపాటలతో విద్యనందిస్తూ పౌష్టికాహారాన్ని అందిస్తామని అంగన్ వాడి టీచర్ బి అరుణ గోవర్ధన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని అంగన్ వాడి కేంద్రం (4)లో విద్యార్థుల తల్లిదండ్రుల ఆధ్వర్యంలో విద్యార్థులకు అసెస్మెంట్ కార్డ్స్ అందజేశారు. అలాగే అన్న ప్రసన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,మా బడి ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుంది, ఇక్కడికి వచ్చే విద్యార్థులకు ఆటపాటలతో విద్య నేర్పిస్తాం,విద్యార్థులు అక్షరాలను గుర్తించి చదవడం అక్షరాలను రాయించడం, చిన్న చిన్న బొమ్మలను చూస్తూ డ్రాయింగ్ వేయించేలా,విద్యార్థులకు నేర్పిస్తామని అన్నారు, అలాగే ఆటలు ఆడిస్తూ పద్యాలను వలవేయిస్తామని అన్నారు. మన గ్రామంలో మూడు సంవత్సరాల పిల్లలు ఉంటే మా పాఠశాలలో చేర్పించండి అని విద్యార్థులు తల్లిదండ్రులకు తెలిపారు. ఆయా ఫాతిమా,విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



ప్రసన్న చేస్తున్న అంగన్వాడి బి అరుణ గోవర్ధన్ రెడ్డి



## ఇందిరమ్మ ఇళ్లను సందర్శించిన కలెక్టర్

**- పాల్గొన్న సోమనాద్రి పోతురాజు**



**మానవపాడు, జూలై 26 (జనం సాక్షి)** ఎర్రవల్లి మండలం కొండేరు గ్రామం నందు ఇందిరమ్మ ఇళ్లను ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యుల ద్వారా జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ కుమార్, ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోమనాద్రి పోతురాజు శనివారం సందర్శించారు. అనంతరం ఇల్లు ప్రారంభించిన వారికి బిల్లులు మంజూరు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ కుమార్, సోమనాద్రి పోతురాజు, కొండేరు గ్రామ ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు, గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స చేసిన డాక్టర్లు

**గద్వాల నడిగడ్డ,జూలై 26 (జనం సాక్షి)** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు శనివారము అరుదైన చికిత్స చేశారు. జిల్లా ఆసుపత్రి వైద్యులు 20 ఏళ్లుగా కడుపు నొప్పితో ఇబ్బంది పడుతున్న మహిళకు హెర్నియ ఆపరేషన్‌లో భాగంగా 4 గంటల పాటు శ్రమించి ముడుచుకుపోయిన పేగులను విడదీసి ఆపరేషన్ నిర్వహించారు. సర్జరీ అనంతరం మహిళ ఆరోగ్యంగా ఉందని డాక్టర్లు తెలిపారు. అలాగే ఉమ్మ నీరు ఎక్కువగా ఉండటంతో ఓ మహిళకు ఆపరేషన్ చేసి బిడ్డకు జన్మనిచ్చిందని ఆ తర్వాత ఇబ్బంది పడటంతో మహిళ క్రిటికల్ పొజిషన్లో ఆసుపత్రికి రాగ ఆమెకు కూడ చికిత్స చేసి ఇబ్బంది పడిన మహిళను ఆపరేషన్ చేసి సక్సెస్ చేసినట్టు వైద్యులు తెలిపారు. ఈ సర్జరీలో డాక్టర్ విపంచి, డాక్టర్ కేచరి, డాక్టర్ విజయ భాస్కర్,డాక్టర్ స్పందన పాల్గొన్నారు.





## మున్సిపల్ కార్మికులకు రెయిన్ కోట్స్ పంపిణీ

**జడ్చర్ల, జులై 26 (జనం సాక్షి):** మున్సిపాలిటీ పరిధిలో విధులు నిర్వహించే కార్మికులకు వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని రెయిన్ కోట్లను, చేతి గ్లౌజులను శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత కమిషనర్ లక్ష్మారెడ్డి, వైస్ చైర్ పర్సన్ సారికలతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ఎండనక, వాననక మున్సిపాలిటీ పరిశుభ్రతకు పాటుపడే కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వర్షాకాలంలో రెయిన్ కోట్లను, చేతి గ్లౌజులను అందించడం జరుగుతుందని, వర్షాకాలంలో కార్మికులకు కావలసిన అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బుక్క మహేష్, చైతన్య చౌహన్, కుమ్మరి రాజు, ప్రశాంత్ రెడ్డి, రహీం, జ్యోతి రెడ్డి, లత, శశి కిరణ్, విజయ్, నాయకులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ పలు వార్డులలో పర్యటించి వర్షాకాలం నేపథ్యంలో డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. పలు వార్డులలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ లపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు.

## ఎద్దుల సురేందర్ రెడ్డి ఆర్థికసాయం



**వీపనగండ్ల, జులై 27 జనం సాక్షి)** వీపనగండ్ల మండల పరిధిలోని పుల్గర్ చర్ల గ్రామంలో వారం రోజుల కిందట మృతి చెందినటువంటి బోయ గంగ రాములు భార్య సుగుణమ్మకి 5000 రూపాయలు, 50కేజీల సన్న బియ్యాన్ని దానం చేసి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎద్దుల సురేందర్ రెడ్డి మానవత్వాన్ని చాటుకున్నారు. గ్రామానికి చెందిన శీలం లక్ష్మి దేవమ్మ అనారోగ్యంతో మృతి చెందినటువంటి కుమారుడు శీలం విష్ణుకి 5000 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎద్దుల సురేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆపదలో ఉన్న కుటుంబాలకు తన వంతు సాయంగా సహాయం చేస్తూ ఆసరాగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ మధుగం నరసింహ, ఎద్దుల నరేందర్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ బాలస్వామి,చిన్న రాముడు,బిజ్జా కృష్ణయ్య బాపనపల్లి శశికాపూర్, బీజ్జా కేశవులు, బొడ్డుపల్లి మన్యం, బాపనపల్లి నాగరాజు, మధుగం నాగరాజు, బత్తుల బాలరాజు, దండు గణేష్, వడ్డే శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వాటర్ ఫిల్టర్ అందజేత

**కృష్ణ, జులై 26 (జనం సాక్షి):** కృష్ణ మండలంలోని కున్సీ గ్రామంలో శ్రీ శ్రీ విజయరాజ్ తిలక్ సూరీశ్వర్ జీ మొదటి పుణ్యతిథి సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు శ్రీ శ్రేణి కుమార్ తన భార్య కీర్తి శేషులు సరళ బాయి జ్ఞాపకార్థం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛమైన తాగు నీటి కోసం నీటి శుద్ధి పరికరం (వాటర్ ఫిల్టర్ )ను అందించారు. ప్రధానోపాధ్యాయులు నల్లే శివరాజ్ ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం అధ్యక్షులను సన్మానించారు. పాఠశాల ఆవరణలో ట్రస్ట్ సభ్యులు మొక్కలు నాటి విద్యార్థులకు స్వీట్లు పంపిణి చేశారు.కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు భరత్ శేట్, లాల్ చంద్ జైన్, మహిపాల్ రెడ్డి అడ్వకేట్, శివరాజప్ప సౌకారి, పూజరు ప్రభు,పాఠశాల ఉపాధ్యాయులు అనిత, అశోక్, అమృత, సుప్రజ, నరేందర్, ఖాసీం అలీ, నర్సిములు, స్వీపర్ రేణుక, విద్యార్థులు పాల్గొన్నారు.





## ఆసుపత్రి సిబ్బంది అందుబాటులో ఉండాలి : డాక్టర్ వంశీకృష్ణ

**వీపనగండ్ల, జులై 27 (జనం సాక్షి)**

ఉమ్మడి మండల పరిధిలోని వైద్య ఉప కేంద్రాలను డిడిఓ డాక్టర్ వంశీకృష్ణ శనివారం సందర్శించారు. కల్వరాల, అమ్మపల్లి, పెద్దమారూర్, లక్ష్మీ పల్లి ఉప కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిర్మాణంలో ఉన్న ఉప కేంద్రాలను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు చెప్పారు. డాక్టర్ వంశీకృష్ణ ఆసుపత్రి సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ వానాకాలంలో ప్రజలు అనారోగ్యం పాలు అయ్యే అవకాశం ఉన్నందున ప్రజల ఆరోగ్యం పట్ల ఆసుపత్రి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సలహా ఇచ్చారు. చికిత్స కోసం వచ్చే ప్రజలకు అన్నివేళల అందుబాటులో ఉండే విధంగా ప్రణాళిక చేసుకోవాలని వైద్య సిబ్బందికి తెలిపారు. చిన్నపిల్లలకు వ్యాధి నిరోధక టీకాలను సమయానికి ఇవ్వాలని తెలిపారు. డ్రై డే ఫ్రైడే ను తప్పకుండా పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాటా ఎంట్రీ అధికారి రాఘవేందర్, ఆయా ఉపకేంద్రాల ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముడుమాల్ పాఠశాలలో వణమహోత్సవం



**కృష్ణ, జులై 26 (జనం సాక్షి)**

కృష్ణ మండలం మూడు మాల్ ప్రాథమిక పాఠశాలలో పర్యావరణ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థుల చేత మొక్కలు నాటి వనమహొత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్ మాట్లాడుతూ మొక్కల పెంపకం, సంరక్షణ, బాధ్య తల గురించి విద్యార్థులకు వివరించారు.అనంతరం కమిటీ ఇంచార్జ్ ఆస్మా నిషాత్ 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు ఇద్దరు చొప్పున తీసుకుని కమిటీ విధులు, బాధ్యతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి కుమార్, జ్యోతి, పద్మావతమ్మ, వాలంటీర్ శిరీష, పాఠశాల సిబ్బంది యండి సోఫీ,శివమ్మ మధ్యాహ్న భోజన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## పాడి కౌశిక్ రెడ్డిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**కృష్ణ, జులై 26 (జనం సాక్షి):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై రాష్ట్ర మంత్రులపై, పీసీసీ అధ్యక్షులపై శుక్రవారం సోషల్ మీడియా వేదిక గా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు, అసత్య ఆరోపణలు చేసినందుకు శనివారం కృష్ణ పోలీస్ స్టేషన్ లో కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజప్ప గౌడ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్, మండల నాయకులు పల్లె సురేష్, సంతోష్ పాటిల్, గ్రామ అధ్యక్షులు సిద్రం, ఈరన్న నాయక్, సోలాపూర్ నగేష్, సుదర్శన్, తిమ్మన, తిమ్మప్ప, వాకిటి బాబు, బాబు కుసుమూర్తి తదితరులు పాల్గొన్నారు.




## శాసన్ పల్లిలో మెగా హెల్త్ క్యాంప్



**నారాయణపేట జులై 26 (జనం సాక్షి):**

నారాయణపేట మండలం శాసన్ పల్లి గ్రామంలో శనివారం నాడు మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ ఆరోగ్యం పట్ల ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని డాక్టర్లు చందన, శిరీష, మంజుద్ సూచించారు.నర్సిములు, అశోక్, ఎల్ టి దశరథ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాల్లో ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని వారు కోరారు. శాసనపల్లి గ్రామంలో టీబీ, ఛాయా వంటి వ్యాధుల నిర్ధారణకు ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంప్లో వారు మాట్లాడారు. ఎవరికైనా ఎలాంటి ఆరోగ్య సందేహాలు ఉన్నా, తక్షణమే ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో తండ్రి కూతురు మృతి దురదృష్టకరం

**- టీ.సాయిచరణ్ రెడ్డీ కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు**

**ఖిల్లా ఘనపురం, జులై 26, (జనం సాక్షి) :**



షాద్ నగర్ పట్టణ చౌరస్తాలో బైక్‌పై వెళుతున్న తండ్రి కూతురును ట్యాంకర్ ఢీకొనడంతో ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందిన తండ్రి మశ్చందర్, కూతురు మైత్రిల, కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సహాయం అందించాలని, తక్షణమే ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టి.సాయిచరణ్ రెడ్డి శనివారం తనా నివాసం లో ఏర్పాటు చేసిన సమావేశం లో అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తండ్రి కూతుర్లు దుర్మరణం పాలవడం విచారకరమైన సంఘటనని, విషయం తెలిసి ఎంతో దిగ్భ్రాంతి చెందానని, తన హృదయాన్ని ఎంతో కలచివేసిందని టి. సాయిచరణ్ రెడ్డి తెలిపారు. ఉన్నత చదువులు చదివి, ఉన్నత స్థానానికి ఎదగాలని కూతురు కోరిక. తన కూతురిని బాగా చదివించి అత్యున్నతమైనస్థానంలో చూడాలని ఆ తండ్రి ఆశ, ఒక లారీ రూపంలో ప్రాణాలు కోలుపోయి ఇద్దరు దుర్మరణం పాలవడం చాలా దురదృష్టకరమైన సంఘటనని, తండ్రి, మరణించిన వార్త విషయం నన్ను చాలా దిగ్భ్రాంతికి దానికి సాయిచ రణ్ రెడ్డి బాధ తప్త హృదయంతో తెలిపారు. ఆ కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించి తండ్రి కూతురు ఆత్మకు శాంతి కలగాలని ఆ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వర్షాకాలం సందర్భంగా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలతో ఉండాలని, వాహనాలను జాగ్రత్తగా నడపాలని, ఒక నిండు ప్రాణం విలువ పోయినప్పుడు తెలుస్తుందని, ఒక ఇల్లు పెద్దదిక్కుని కోల్పోతే, ఎంత బాధ పడాల్సి వస్తుందో అందరు గమనించాలని కోరారు. మృతి చెందిన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## ఆరు గ్యారంటీలు అమలు ఏమైంది ?

**- కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో బిఆర్ఎస్ నేతలు**

**అమరచింత జూలై 26 జనం సాక్షి**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆరు గ్యారంటీలు చెప్పి కావట్లేదనిలేదని మాటలకే పరిమితమైందని బి.ఆర్.ఎస్. నాయకులు విమర్శించారు. శనివారం మండల కేంద్రంలోని మస్తీపూర్ క్రాస్ రోడ్ దగ్గర ఇండియన్ పెట్రోల్ బంకు పక్కన ఉన్న మినీ ఫంక్షన్ హాల్ లో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 18 నెలలు కావస్తున్న ఉమ్మడి పాలమూరు జిల్లాలో పెండింగ్ ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయలేని అసమర్థ పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో వలసల నివారించి పాలమూరును సస్యశ్యామలం చేశారని ఆయన అన్నారు. కేసీఆర్ పథకాలే కొనసాగుతున్నావన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల నాయకులు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమేష్ పట్టణ అధ్యక్షులు నరసింహులు గౌడ్ మాజీ జెడ్పిటిసి రాజేందర్ సింగ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్సే రాజు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగభూషణంగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభకు బయలుదేరిన టిడబ్ల్యూటియు గిరిజన ఉపాధ్యాయ బృందం

**అచ్చంపేట జూలై 26 (జనం సాక్షి):**



తెలంగాణ రాష్ట్రంలో గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయిల సమస్యలపై పోరాటం చేయడానికి నిరంతరం కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం పట్టణంలో నిర్వహిస్తున్న సందర్భంగా నాగర్ కర్నూలు జిల్లా గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయ బృందము ఈ రోజు అచ్చంపేట పట్టణము నుండి బయలుదేరి భద్రాచలం వెళ్లడం జరిగినది. ఈ సందర్భంగా రాష్ట్ర నూతన కార్యవర్గం ఎన్నిక తోపాటు రాష్ట్రంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులు, డాన్స్కులు కొరకు అదేవిధంగా రాష్ట్రంలో పనిచేస్తున్న భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల సమస్యలపై అదేవిధంగా 300 పైగా విద్యార్థులు ఉన్న వసతి గృహాలను ఆశ్రమ పాఠశాలలుగా మార్చి బోధన, బోధ నేత్ర సిబ్బందిని నియమించే విధంగా దానితోపాటు నూతన పిఆర్సి వెంబడే అమలు చేయుట గురించి పెండింగ్ బకాయిలు చెల్లించుట గురించి, డైలీ వేజ్ వర్కర్ల వేతనాలు పెంచుతూ తో పాటు వారికి కూడా టైం స్కేలు ఇచ్చే విధంగా, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉన్నటువంటి ఐటీడీఏ మన్ననూర్ రెగ్యులర్ ప్రాజెక్టు అధికారి ఐఏఎస్ ను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వము పై ఒత్తిడి తెచ్చే విధంగా కృషి చేయాలని రాష్ట్ర మహాసభలో రాష్ట్ర కమిటీకి ప్రతిపాదనలు ఇవ్వడం జరుగుతుందని నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బయన్న తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, తిరుపతయ్య, మల్లేష్, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఆంజనేయులు, బాలరాజు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శంకర్, జిల్లా అధ్యక్షులు మేకల లింగస్వామి, కార్యదర్శి రామ్ లాల్ సభ్యులు నరేష్ లౌక్య ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## చర్ల గోపులారం పాఠశాలలో రేయన్ డే సెలబ్రేషన్స్




**కొండాపూర్ జూలై 26 (జనం సాక్షి)**

మండల పరిధిలోని చర్ల గోపులారం ప్రాథమిక పాఠశాల ఆవరణంలోని అంగన్వాడి కేంద్రంలో రేయన్ డే సందర్భంగా పిల్లల్లో వాతావరణ అవగాహన పెంచే వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడి పిల్లలతో కలిసి పాఠశాల ఉపాధ్యాయుడు లక్ష్మణ్, అంగన్వాడీ టీచర్ అనసూయ, వేసవి తడిపే వర్షంలో గొడుగులు పట్టించి వాతావరణ మార్పులపై పిల్లలకు అవగాహన కల్పించారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు. వాతావరణ మార్పులను గుర్తించే విధానాలపై పిల్లలకు సులభంగా అర్థమయ్యేలా సూచనలు ఇచ్చారు. చిన్నారులు రంగురంగుల గొడుగులతో వర్షంలో పాల్గొని ప్రకృతిని ఆస్వాదించారు. విద్యార్థుల్లో ప్రకృతి పట్ల అవగాహన పెంపొందించేందుకు రక్షణ చర్యల పట్ల స్పష్టత కలిగించేందుకు ఉపాధ్యాయులు,అంగన్వాడీ టీచర్ లు కలిసి సెలబ్రేషన్ ద్వారా పిల్లల్లో ప్రకృతి పట్ల అవగాహన కల్పించారు.

# జూపల్లిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## - కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి



**చారకొండ, జూలై 26 జనంసాక్షి**

మండలంలోని జూపల్లి గ్రామంలో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా జూపల్లి నెమలిగుట్ట తండా వరకు రూ.2 కోట్ల 70 లక్షల వ్యాయామంతో (ఎస్టిఎస్‌డిఎఫ్) నిధులతో 3.2 కిలోమీటర్ల బీటీ రోడ్డు ప్రారంభించారు. అదేవిధంగా జూపల్లి నుండి వంగూరు గేట్ వరకు9 కోట్లతో3.2 కిలోమీటర్లు మేరకు బీటి రోడ్డు(ఆర్ అండ్ బి) నిధులచే రోడ్డకు శంకుస్థాపన చేశారు. అనంతరం రైతులు ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎలక్షన్లు జూపల్లి గ్రామానికి ప్రచారం వచ్చినప్పుడు ప్రజలు జూపల్లి గ్రామం నుండి వంగూర్ గేటుకు రోడ్డు వేస్తే ప్రజలు ఓటు వేస్తామని అడగడంతోజూపల్లి గ్రామ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. రోడ్డు సమస్య కొరకు అనేకమార్లు జూపల్లి నాయకులు వెంకటయ్య యాదవ్, ముజ్జు బాయ్ బీటీ రోడ్డు మంజూరు చేయించాలని ప్రజలు,రైతులు ఇబ్బంది పడుతున్నారని అట్టి రోడ్డు గుంతల మయంగా మారిందని దృష్టికి తీసుకురావడం జరిగింది.

గత 40 సంవత్సరాల నుండి మట్టి రోడ్డన వెళ్తున్నామని సమస్యను పరిష్కరించాలని వారు కోరడంతో ప్రజలకు ఇచ్చిన హామీ నెరవేర్చాలని బీటీ రోడ్డు మంజూరు చేయించి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా జూపల్లి నుండి నెమలిగుట్ట తండా వరకు బీటి రోడ్డు మంజూరు చేయించి ప్రారంభం జరిగిందని తెలిపారు. జైపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నూతన రేషన్ కార్డులను (25) ఇవ్వడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కొరకు పాటుపడుతుందని గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ఏకైక లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి వైస్ చైర్మన్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కల్వకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సంజీవ్ కుమార్ యాదవ్, డిసిసి ఉపాధ్యక్షులు జూపల్లి వెంకటయ్య యాదవ్,కల్వకుర్తి మార్కెట్ కమిటీ మెంబర్ ముస్తఫా ముజుభాయ్,చారకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బలరాం గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్,కాంగ్రెస్ నాయకులు సత్య హరిచంద్ర ఫౌండేషన్ చైర్మన్ రాములు యాదవ్,కాంగ్రెస్ నాయకులు బాలరాజ్,మాజీ ఎంపీటీసీ నూర్యాల్ నాయక్, మాజీ ఎంపీపీ సాంబయ్య గౌడ్,కాంగ్రెస్ యువ నాయకులు పవన్ నాయక్,అశోక్ రాథోడ్, మల్లికార్జున్, సిరాజ్,కాంగ్రెస్ నాయకులు, ప్రజలు,రైతులు మహిళలు పాల్గొన్నారు.




# చంద్రఘడ్ గ్రామాన్ని సందర్శించిన అధికారుల బృందం

**అమరచింత జనం సాక్షి జూలై 26**

మండలంలోని చంద్రఘడ్ గ్రామంలో ఎంపీడీవో శ్రీ రామ్ రెడ్డి మండల పంచాయతీ అధికారి నరసింహయ్య ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ బృందం శ్రీ వెంకటేష్ గ్రామంలోని స్వచ్ఛతనం పచ్చదనం, తడి చెత్త పొడి చెత్త, ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డ్‌కు చెత్త తరలించడం, తడి చెత్త పొడి చెత్త వేరు చేసి కంపోస్టు ఎరువులు ఎలా తయారు చేస్తారో, పరిశీలించడం శనివారం జరిగింది.

వాటితో పాటు గ్రామాలలో మురుగు కాలువల పరిస్థితి ప్రతి ఇంటిక స్వచ్ఛభారత్ మిషన్లో మంజూరి అయిన మరుగుదొడ్ల నిర్మాణం వాటి స్థితిగతులు గ్రామాలలో ఉన్న లబ్ధిదారులు ఇంకుడు గుంతలు నిర్మాణం గూర్చి, అంగన్వాడీ భవనము ప్రాథమికోన్నత పాఠశాల భవనములలో మరుగుదొడ్లు, కమ్యూనిటీ ఇంకుడు గుంతలు,వర్షపు నీటి ఇంకుడు గుంతలు నిర్మాణం, వంట గదులు పరిశు భ్రత వంటి అంశాలు పరిశీలించి వాటికి సంబంధించిన ర్యాంకింగ్ ఇవ్వడానికి ఇట్టి బృందం పరిశీలించారు. ఈ కార్యక్రమంలోపంచాయతీ కార్యదర్శి సరిత, ఫీల్డ్ అసిస్టెంట్ బల్ రెడ్డి ,ఎపిఓ రఘుపతి రెడ్డి టీ ఏ.బాలరాజు, సమద్ లు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్‌లో ఓపెన్ ఇంటర్ పరీక్షలు

**జిల్లా కోఆర్డినేటర్ కంచర్ల శివప్రసాద్**



**నాగర్ కర్నూల్ ఆర్సీ, జూలై 26(జనంసాక్షి):**

తెలంగాణ ఓపెన్ స్కూల్ ఎస్ఎస్సి ఇంటర్మీడియట్ పరీక్షలు సెప్టెంబర్ 2025లో నిర్వహించుటకు గాను డైరెక్టర్ తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ హైదరాబాద్ వారు నిర్ణయించడం జరిగింది. 2025 -26 విద్య సంవత్సరంలో అడ్మిషన్ పొందిన, గతంలో ఫెయిల్ అయిన విద్యార్థులు వారికి సంబంధించిన ఏఐ కో-ఆర్డినేటర్ ని సంప్రదించి నిర్దిష్ట సమయంలో ఫీజు చెల్లించ వలెను పరీక్ష రుసుముకు కేవలం మీసేవ మరియు టీఎస్ ఆన్లైన్ నందు మాత్రమే చెల్లించగలరు. ఏమైనా సందేహాలు ఉంటే ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ కంచర్ల శివప్రసాద్ సెల్ నెంబర్ 988 5683314 కు ఫోన్ చేసి సంప్రదించగలరు ఫీజు వివరాలు ఎలాంటి ఫైన్ లేకుండా 28.7. 25 నుండి 5. 8.25 వరకు 25 రూపాయల ఫైన్ తో 6. 8.25 నుండి 10. 8.25 వరకు 50 రూపాయల ఫైన్ తో 11.8.25 నుండి 15. 8.25 వరకు ఈ మూడు పరిస్థితుల్లో కాకుండా అత్యవసర పరిస్థితుల్లో ఫీజు చెల్లించడానికి 16.8.25 నుండి 18. 8. 25 వరకు అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా కోఆర్డినేటర్ కంచర్ల శివప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

# వర్షాల దృష్ట్యా జాగ్రత్తగా ఉండాలి : ఎస్ఐ



**శివ్వంపేట జూలై 26 జనంసాక్షి :**

ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో మండల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని శివంపేట ఎస్ఐ మధుకర్ రెడ్డి సూచించారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చెరువులు కుంటల వద్దకు ఎవ్వరూ కూడా వెళ్ళొద్దని, అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూడదన్నారు. వాహన దారులు అతి వేగంగా వాహనాలను నడపరాదని వర్షాలతో వాహనాలు స్కిడ్ అయ్యి పడి, ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. ఉధృతంగా ప్రవహిస్తున్న కాలువలు, నదులు, చెరువులు, కుంటలను చూడటానికి వెళ్లారాదని, రైతులు పొలాలో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్త వహించాలని ఆయన సూచించారు. అదేవిధంగా విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను కానీ చేతులతో తాకకకూడదని, అలాగే నీరు నిలువ ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గర నుండి వెళ్లవద్దన్నారు. వాగులు, వంకలు బ్రిడ్జ్ లపై నుండి పొంగి, ప్రవహించే సమయంలో అటు ఇటుగా దాటాడానికి ప్రయత్నించ వద్దని విజ్ఞప్తి చేశారు.శిథిల వ్యవస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండద్దని, తడిగా ఉన్న కరెంట్ పోల్స్, ఎలక్ట్రిక్ వైర్స్ తాకవద్దని, అలాగే గ్రామాలలో చేపల వేటకు ఎవరు వెళ్ళవద్దని, అత్యవసర సమయంలో డయల్ 112 కు సమాచారం ఇవ్వాలని ఎస్ ఐ మధుకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# పేమెంట్ ఇవ్వడంలో కంపెనీలపై సాకులు చెబుతున్న ఆర్గనైజర్లు

## - నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్

**గద్వాల నడిగడ్డ, జూలై 26 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లాలోని విత్తనపత్తిని సాగు చేస్తున్న రైతులకు డిసెంబర్ నెలలో రావాల్సిన పేమెంట్ ఇప్పటివరకు ఇవ్వకుండా కంపెనీల పేరు చెప్పి రైతులను అన్యాయం చేయడం సరికాదని వెంటనే రైతులకు పేమెంట్లు చెల్లించాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా విత్తనపత్తిని సాగు చేస్తున్న సీడ్ పత్తి రైతులను అనేక రకాలుగా దోపిడీ చేయడమే కాక, పంట ఇచ్చిన తర్వాత మూడు నెలల్లోపు పేమెంటు చేయాల్సి ఉండగా, డిసెంబర్ రావాల్సి ఉండగా సంవత్సరం దాటిన కూడా ఇప్పటివరకు రైతులకు పేమెంట్ నివ్వకుండా రైతులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. అలాగే ప్రస్తుతం వేసిన పంటకు పెట్టుబడులు ఇవ్వడం లేదని, దీంతో విత్తనపత్తి రైతులు పెట్టుబడి కూలీలు, వ్యవసాయ కూలీ ఖర్చులు నిమిత్తం పెరగడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని వెంటనే అట్టి పెట్టుబడులను అందజేయాలని అన్నారు. గత కొన్ని రోజుల క్రితం జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గరకు పెద్ద ఎత్తున రైతులు చేరుకొని నిరసన చేపట్టగా జిల్లాలో రైతు పండించిన విత్తనపత్తి పూర్తి మొత్తంలో కొనుగోలు చేయడానికి జిల్లా కలెక్టర్ సీడ్ కంపెనీ ప్రతినిధులు, ఆర్గనైజర్లతో సమావేశం ఏర్పాటు చేసి లిఖితపూర్వకంగా హామీ ఇవ్వడం జరిగిందని, ఆ హామీలను ప్రస్తుతం ఆర్గనైజర్లు తుంగలో తొక్కారని మండిపడ్డారు. గత సంవత్సరం రైతుకు ఇవ్వాల్సిన పేమెం టును ఇప్పటిదాకా ఇవ్వకుండా రైతులను ఇబ్బందులు పెట్టడమే కాకుండా, కంపెనీలు పెట్టుబడులు ఇవ్వడం లేదని ఆర్గనైజర్లు చెప్పే మాటలు మరో కొత్త నాటకానికి సిద్ధమ య్యారని అన్నారు. కేవలం మూడు నెలల్లోపే పేమెంట్ ఇవ్వాల్సి ఉండగా రైతుపై అనేక రకాలుగా వడ్డీలు వసూలు చేయడమే కాక ప్రస్తుతం వేసిన పంటలకు పెట్టుబడులు ఇవ్వ కుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తే నడిగడ్డ హక్కుల పోరాట సమితి తరపున జిల్లాలో మరో ఉద్యమానికి సిద్ధమవుతామని త్వరలోనే దీనిపై ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటు చేస్తామని డిమాండ్ చేశారు. రైతు పక్షాన న్యాయ పోరాటానికై అవసరమైతే న్యాయ స్థానాన్ని ఆశ్రయిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు,మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు,నాయకులు గోపాల్ చిన్న రాముడు, శాంతన్న,లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

